

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
ఆదివారం 11-01-2026 పేజీలు : 17


## ఘనంగా లైట్‌హౌస్ ఫెస్టివల్ ముగింపు వేడుకలు..

2వ పేజీలో



## విశాఖ పోర్ట్ అభివృద్ధికు 230 కోట్లు

- నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన



6వ పేజీలో

## విశాఖలో సెలబ్రిటీ క్రికెట్ సందడి




- 16 నుంచి మూడు రోజులపాటు కొనసాగనున్న మ్యాచ్ లు
- అభిమానుల ఫేవరెట్ జట్టుగా తెలుగు వారియర్స్
- తమ సత్తా చాటేందుకు బరిలో దిగుతున్న ఇతర జట్లు
- మ్యాచ్ ల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు

3వ పేజీలో

## జీవీఎంసీ లో అవినీతి అనకొండ..!!

- విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- సత్వరమే నివేదిక అందజేయాలని ఆదేశాలు
- గాజువాక జోన్ ఎసిపి వెంకట్రావు పై విచారణకు మెమో జారీ
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ టౌన్ ప్లానింగ్ శాఖ..!



(వార్త 2వ పేజీలో)

## రెవెన్యూ సిబ్బందిపై హత్యాయత్నం ?



- ఆక్రమణ తొలగింపులో దారుణం
- జెసిబి ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నం
- రెవెన్యూ సిబ్బందిపై భౌతిక దాడులు..!
- పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- కబ్జాదారుడికి స్థానిక ఎమ్మెల్యే అండదండలు
- పెందుర్తి పోలీసులు పై రెవెన్యూ అధికారులు అసంతృప్తి..!

2వ పేజీలో

# ఘనంగా లైట్‌హౌస్ ఫెస్టివల్ ముగింపు వేడుకలు..

**● కేంద్ర మంత్రులు, సర్బానంద సోనోవాల్,సురేష్ గోపి ముఖ్య అతిథిలు గా హాజరు ● తెలుగు భాషపై ప్రేమ చాటిన కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ● విశాఖ ప్రజల క్రమశిక్షణ, అభివృద్ధిపై ప్రశంసల వర్షం**



**విశాఖ సిటీ, జనవరి 10, మేజర్‌న్యూస్:** విశాఖ ఎంజిఎం పార్క్ వేదికగా నిర్వహించిన "జాతీయ భారతీయ లైట్‌హౌస్ ఫెస్టివల్-2026" రెండవ రోజు కార్యక్రమం అట్టహాసంగా ముగిసింది. ముగింపు వేడుకలో కేంద్ర పోర్ట్స్,షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ పాల్గొని చేసిన ప్రసంగం సభను ఆకట్టుకుంది.తెలుగులోనే తన ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి,"మీరంతా బాగున్నారా? మీ అందరికీ నా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు" అంటూ విశాఖ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.తెలుగు భాషపై తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ,"తెలుగు చాలా తీయని భాష.తెలుగు మాట్లాడే వారిని వింటే ఆ భాషలోని మాధుర్యం నన్నెంతో ఆకర్షిస్తుంది. మీ గురించి నాకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు.విశాఖ ప్రజలపై ప్రశంసలు కురిపించారు. విశాఖ ప్రజల క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే స్వభావాన్ని కొనియాడిన సోనోవాల్,విశాఖపట్నం కేవలం అందమైన నగరం మాత్రమే కాదు, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం. ఇక్కడి ప్రజలు ఎంతో శ్రద్ధగలవారు, బాధ్యతాయుతమైనవారు అని అన్నారు.లైట్‌హౌస్ ఫెస్టివల్‌తో పర్యాటకానికి ఊతం గౌరవనీయ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్న మంత్రి, లైట్‌హౌస్ ఫెస్టివల్ సముద్రతీర ప్రాంతాల అభివృద్ధికి, పర్యాటక రంగానికి కీలకంగా మారుతుందని తెలిపారు.'సాగరమాల' ప్రాజెక్ట్ ద్వారా తీరప్రాంతాలను పారిశ్రామికంగా, పర్యాటక పరంగా బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు.విశాఖ పోర్ట్ పాత్ర కీలకం విశాఖపట్నం పోర్ట్ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతోందని పేర్కొంటూ, ఇక్కడి అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి అన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ మరిన్ని విజయాలను అందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖుల సందడి ఈ ముగింపు కార్యక్రమంలో కేంద్ర పర్యాటక, పెట్రోలియం మరియు సహజవాయు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ నన్ను ఈ వేడుకకు ఆహ్వానించడం నాకు చాలా గర్వంగా ఉంది.ఇంత అందమైన ప్రదేశం లోకి ముఖ్య అతిధిగా రావడం చాలా సంతోషంగా ఉంది.ఆంధ్రప్రదేశ్ లో నా సినిమాలు ఆదరించి నాకు మంచి గుర్తింపు తెచ్చాయి.లైట్ హౌస్ ఫెస్టివల్ విశాఖ లో దేశం గర్వ పడేలా నిర్వహించారు.ఈ కార్యక్రమం కు హాజరైన విశాఖ నార్త్ ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు, విశాఖ మేయర్ పేలా శ్రీనివాసరావు, ఓడరేవులు--షిప్పింగ్ శాఖ కార్యదర్శి విజయ్ కుమార్, లైట్‌హౌస్ అండ్ లైట్‌షిప్స్ డైరెక్టర్ జనరల్ మురుగానందం, విశాఖ పోర్ట్ అథరిటీ చైర్మన్ డా. అంగముత్తు, డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని కొరాటి, డీసీఐ ఎండీ కెప్టెన్ దివాకర్తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు, యువత, విశాఖ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వికసిత్ భారత్ దిశగా పిలుపు "మనందరం కలిసి 'వికసిత్ భారత్ణ లక్ష్యం కోసం పని చేద్దాం" అంటూ మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. చివరగా "జై హిందు నినాదంతో సభికులను ఉత్సాహపరిచారు.

# జనసేన పార్టీ 2026 కేలండర్ పంపిణీ



**సాగర్‌నగర్, జనవరి 10, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం 8వ వార్డు పరిధిలో తిమ్మాపురం గ్రామంలో ఈరోజు జనసేన పార్టీ నాయకులు శ్రీ శాఖరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 2026 కేలండర్ ఇంటికి ఇంటికి పంచిపెడుతూ, గ్రామంలో గల వివిధ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. తమ వద్దకు వచ్చిన సమస్యలను గౌరవ ఎమ్మెల్యే గారికి మరియు అధికారుల దృష్టిలో పెట్టి సమస్యల పరిష్కార దిశగా తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శాకాహారమే కాలానికి అవసరం



**విశాఖఎడ్యుకేషన్, జనవరి 10, మేజర్‌న్యూస్:** శాకాహారం అనేది రోజువారీ జీవితంలో అహింసకు ఆచరణాత్మక రూపమని జాతీయ శాకాహార ఉద్యమం నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ వ్యవస్థాపకులు ఆచార్య శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల జీవన అనుభవాలకు దగ్గరైన భాషలో ఈ విలువలను వ్యక్తపరిస్తే వాటి ప్రభావం మరింత లోతుగా, అర్థవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎంవీపీ కాలనీలోని సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆచార్య శ్రీనివాస్ పాల్గొని, ఆరోగ్యకరమైన జీవనానికి శాకాహార ఆహారాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. శాకాహారం శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, సామాజిక సమతుల్యతకు దోహదపడుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ క్యూ ఫోర్ పీస్ వరల్డ్ వైడ్ ఇంచార్జి యూ ఎస్ ఏ ఉపాధ్యక్షులు డీన్ వాన్ ల్యూవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ కార్యనిర్వాహక సంచాలకులు డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ మాట్లాడారు. శాకాహారం మరియు అహింసా సూత్రం (అహింస) ఒకదానితో ఒకటి విడదీయరాని సంబంధం కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా యువతలో నైతిక అవగాహన, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో భాష కీలక పాత్ర పోషిస్తుందని డా. అభిషేక్ పేర్కొన్నారు. హిందీ భాష ద్వారా శాకాహార విలువలను ప్రచారం చేయడం వల్ల నైతిక ఆలోచనలు ప్రజల హృదయాలకు మరింత సాంస్కృతికంగా, భావోద్వేగంగా చేరువ అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ హిందీ దినోత్సవం నేపథ్యంలో శాకాహారాన్ని, శాంతి విద్యను, కరుణామయ జీవనశైలిని ప్రోత్సహించేందుకు భాష ఆధారిత ఆలోచనాత్మక విధానాలు అవసరమనే సమగ్ర అవగాహనతో ఈ సమావేశం ముగిసింది.

# జీవీఎంసీ లో అవినీతి అనకొండ..!!

**విశాఖ సిటీ, జనవరి 1, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విభాగాలలో అవినీతి పెరిగిపోతుంది. కింద స్థాయి సిబ్బంది నుంచి అధికారి స్థాయి వరకు అవినీతికి పాల్పడుతూ అడ్డగోలుగా అక్రమ ఆస్తులను సంపాదిస్తున్నారు. తాము ఏమి చేసినా చెల్లుతుంది అనే భావనతో అక్రమాలను కొనసాగిస్తున్నారు. అయితే తాజాగా గాజువాక జోన్ పరిధిలో పనిచేస్తున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ కే.వెంకట్రావు అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ విజిలెన్స్ విభాగం అతని అవినీతిపై విచారణకు ఆదేశించింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మెమో కూడా జారీ చేసింది. ఏసీపీ కె.వెంకట్రావు గతంలో ఎండాడలో పని చేసినప్పుడు అతనిపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. గాజువాక ఏసీపీగా కూడా అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు కూడా వచ్చాయి. దీంతో అతనిపై ప్రభుత్వ దృష్టి సారించడం జరిగింది. అతని అవినీతి అక్రమాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ విజిలెన్స్ విభాగం పూర్తిస్థాయి విచారణకు ఆదేశించడం జరిగింది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించింది. జీవీఎంసీ కమిషనర్ తో పాటు డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వేర్వేరుగా దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని ఆదేశించింది. దీంతో జీవీఎంసీలో పనిచేస్తున్న పలు విభాగాల అవినీతి అధికారులకు చెమటలు పట్టాయి. ఎప్పుడు తమ వంతు వస్తుందో అని ఆందోళన చెందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధికారులపై దృష్టి సారించి వారిపై చర్యలు తీసుకునేందుకు సన్నద్ధమవుతుంది.ఏసిపి కే.వెంకట్రావు తో పాటు చాలామంది అధికారులు జివిఎంసిలోని వివిధ విభాగాలలో పని చేస్తూభారీ ఎత్తున ఆస్తులను కూడగట్టినట్లు ప్రభుత్వ దృష్టికి వెళ్లడం జరిగింది. త్వరలో మరికొందరు అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# సంక్రాంతి పండుగ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## - క్రైమ్ ఎస్.ఐ షేక్ షరీఫ



**ఆనందపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని క్రైమ్ ఎస్ఐ షేక్ షరీఫ్ తెలిపారు. పండగకు సొంత ఊర్లకు వెళ్లాలనుకునే వారు మీ ఇండ్లకు తాళాలు వేయడంతో పాటు చుట్టుపక్కల వారికి తెలిపి, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఊర్లకు వెళ్లే సమయాలలో బంగారు ఆభరణాలు,విలువైన వస్తువులు తమ వెంట తీసుకువెళ్లాలని లేదంటే బ్యాంక్ లాకర్లో భద్రపరచాలని తెలిపారు. అలాగే మీ పరిసర ప్రాంతాలలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే ఈ క్రింది నెంబర్ 9490624727 కు ఫోన్కు ద్వారా తెలియజేయాలని స్థానికులను కోరారు

# రెవెన్యూ సిబ్బందిపై హత్యాయత్నం ?



**పెందుర్తి, జనవరి 10, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ సిబ్బందిపై కబ్జాదారులు దాడి చేశారు. జెసిబి ని ధ్వంసం చేయడమే కాకుండా, రెవెన్యూ సిబ్బందిపై హత్యాయత్నం చేసేందుకు ప్రయత్నం చేశారు. దీంతో ప్రాణ భయంతో సిబ్బంది అక్కడి నుంచి వెళ్లి స్థానిక పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు అక్కడి ఎమ్మెల్యే నుంచి ఒత్తిడి రావడంతో కబ్జాదారులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో చింతగట్ల గ్రామ సర్వేనెంబర్ 57/ 1, 2 లో ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణలను తొలగించేందుకు స్థానికత ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది జెసిబి తో చర్యలు చేపట్టడం జరిగింది. చింతగట్ల గ్రామానికి చెందిన చీపురుపల్లి నర్సింగరావు, అతని భార్య చీపురుపల్లి చిన్ని, వారి కుమారుడు రాజేష్ లు విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ సిబ్బందిపై అసభ్యకర పదజాలంతో దూషిస్తూ జెసిబి పై దాడి చేసి జెసిబి ముందు బాగాన్ని ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా రెవెన్యూ సిబ్బందిపై భౌతిక దాడికి ప్రయత్నించారు. ప్రాణ భయంతో ఆ సిబ్బంది అక్కడి నుంచి పరుగులశీకించుకున్నారు. వెంటనే పెందుర్తి పోలీసులకు చింతగట్ల గ్రామ రెవెన్యూ అధికారి గోరపల్లి నాగ హనుమాన్ కుమార్ ఫిర్యాదు చేశారు. అయితే సంఘటన స్థలములోనే 112 కు సమాచారం ఇచ్చారు.ఆ వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశారు.తాసిల్దార్ ఆదేశాల మేరకు తమ సిబ్బంది చింతగట్ల ప్రాంతానికి వెళ్లి ఆక్రమణలు తొలగిస్తున్న సమయంలో తమ విధులకు ఆటంకం కలిగిస్తూ తమని దుర్భాషలాడుతూ భౌతిక దాడికి పాల్పడుతూ హత్యయత్నం చేయడానికి ప్రయత్నించిన భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. అయితే పోలీసులకు స్థానిక ఎమ్మెల్యే నుంచి ఒత్తిడి రావడంతో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే సమాచారం. కబ్జాదారులకు పరోక్షంగా ఎమ్మెల్యే సహకరిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఈ రెవెన్యూ సిబ్బంది పై దాడిని పలువురు రెవెన్యూ అధికారులు ఖండిస్తున్నారు.

# విశాఖలో సెలబ్రిటీల క్రికెట్ సందడి..

**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

మరోసారి విశాఖ క్రికెట్ సంబరానికి వేదికగా మారింది.ఈసారి సెలబ్రిటీ క్రికెట్ లీగ్ క్రికెట్ అభిమానులను అలరించనుంది. మధురవాడఏసీఏ–వీడీసీఏ స్టేడియం వేదికగా మూడు రోజులపాటు ఈ లీగ్ జరగనుంది.దేశంలో వివిధ సినీ పరిశ్రమలకు చెందిన జట్లు ఈ లీగ్ లో పాల్గొంటున్నాయి.తమ అభిమాన నటీనటులను నేరుగా చూసేందుకు ప్రజలు ఆసక్తిని చూపిస్తున్నారు.దీంతో ఈ లీగ్ మూడు రోజుల పాటు సందడిగా మారనుంది.ఈనెల జనవరి 16, 17,18 తేదీల్లో ఈ లీగ్ కొనసాగనుంది.జనవరి 16న మధ్యాహ్నం 2 గంటలకు కర్ణాటక బుల్డోజర్ – పంజాబ్ దేషర్ తో జరగనున్న మ్యాచ్ అనంతరం సాయంత్రం 6.30 గంటలకు తెలుగు వారియర్స్ -- భోజ్‌పురి దబాంగ్స్ మ్యాచ్ ఆడనుంది. 17 శనివారం ముంబై హీరోస్ -- బెంగాల్ టైగర్స్ మధ్యఅలాగే సాయంత్రం తెలుగు వారియర్స్ -- పంజాబ్ దే షేర్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది.ఈ సిసిఎల్ టోర్నమెంట్ క్రికెట్‌ను మాత్రమే కాదు, భాషల్ని, ప్రాంతాల్ని కలిపే వేదికగా నిలుస్తోంది. సినిమాతో అభిమానులను మురిపించిన తారలు, మైదానంలో తమ ఆటతో మరోసారి హృదయాలను గెలవనున్నారు.

**తెలుగు వారియర్స్ పైనే అందరి దృష్టి..**

సెలబ్రిటీ లీగ్ లో పాల్గొంటున్న తెలుగు వారియర్స్ పైన అందరి దృష్టి ఉంది. ఈసారి ఈ లీగ్ లో తెలుగు వారియర్స్ తన సత్తా చాటే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.విశాఖపట్నం స్టేడియం హోమ్ గ్రౌండ్ కావడంతో తెలుగు వారియర్స్ ప్రత్యర్థులపై విజృంభించే అవకాశాలు కూడా స్పష్టంగా ఉన్నట్లు తెలుస్తుంది.గతంలో జరిగిన మ్యాచ్లను చూసుకుంటే ప్రత్యర్థులపై తెలుగు వారియర్స్ అద్భుతంగా ఆడి విజయాలను సాధించడం జరిగింది.నేడు ఈ సెలబ్రిటీ లీగ్ మ్యాచ్లలో తెలుగు వారియర్స్ ఫేవరెట్ జట్టుగా కొనసాగుతుంది.తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ మ్యాచ్ లలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నారు.

**సత్తా చాటనున్న ఇతర జట్లు..**

ఈ సెలబ్రిటీ లీగ్ మ్యాచ్లలో తెలుగు వారియర్స్ ఫేవరెట్ జట్టు అయినప్పటికీ కూడా ఇతర సినీ పరిశ్రమల నుంచి ఆడేందుకు సిద్ధంగా ఉన్న జట్లు బౌలింగ్, బ్యాటింగ్ ,ఫీల్డింగ్ విభాగాలలో పాటిష్టంగా ఉన్నాయి. ఈ జట్లు కూడా ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపించేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే ఏ జట్టును కూడా తక్కువగా అంచనా వేయలేని పరిస్థితి ఉంది.ఒకసారి బరిలో దిగాక తాడో పేడో తేల్చుకునేందుకు సర్వశక్తులు ఒడ్డి తామెంటో నిరూపించుకునేందుకు సన్నద్ధంగా ఉన్నాయి.

**మ్యాచ్ ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులు..**

మూడు రోజులు పాటు విశాఖలో వరుసగా జరిగే సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అటు తెలుగు వారియర్స్ జట్టులో ఉన్న తమ అభిమాన సెలబ్రిటీలను కళ్లారా చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.అలాగే ఇతర సినీ పరిశ్రమలో ఉన్న సెలబ్రిటీలను కూడా నేరుగా చూసేందుకు తహతహలాడుతున్నారు. మరోసారి ఈ మ్యాచ్ ల నిర్వహణతో విశాఖలో సందడి నెలకోన బోతుంది.అసలే పండగ సీజన్, వరుసగా విద్య సంస్థలకు సెలవులు,వింటర్ సీజన్ లో భారీ సంఖ్యలో విశాఖకు వస్తున్న టూరిస్టులుఈ మ్యాచ్లను తిలకించేందుకు స్టేడియం కు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంది.

# సంక్రాంతి సంబరాల్లో సంప్రదాయ యుద్ధకళల సత్తా...

**● కర్ర సాము ప్రదర్శనలతో కట్టిపడేసిన బల్దేవ్స్ మార్షల్ ఆర్ట్స్ టీమ్ ● చిన్నారుల కర్ర సాము సత్తాకు ఫిదా అయిన సీపీ ● కోచ్ బి.ఏ.లక్ష్మణ్ దేవ్ ను అభినందించిన సీపీ శంఖబత్రబాగ్చి**




**విశాఖపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్:** దేశంలో అంతరించిపోతున్న భారతీయ సంప్రదాయ యుద్ధకళలకు నూతన ఊపిరి పోస్తూ,బల్దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ టీం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం సెంట్రల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సాంస్కృతిక వైభవంతో పాటు సంప్రదాయ యుద్ధకళల గొప్పతనాన్ని చాటిచెప్పింది.ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ సిటీ పోలీస్ కమిషనర్



శంఖబత్రబాగ్చి ముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భోగి మంటను వెలిగించారు. విద్యార్థులు ప్రదర్శించిన కర్ర సాము, కత్తి సాము ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. ప్రత్యేకంగా చిన్నారులు చేసిన కర్ర సాము ప్రదర్శన ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.శరీర ధారుఢ్యం,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని చాటిన ఈ ప్రదర్శనలు చూసి ప్రేక్షకులు పెద్ద ఎత్తున చప్పట్లతో ప్రశంసించారు.అలనాటి భారతీయ యుద్ధకళల వైభవాన్ని నేటి తరానికి చేరవేస్తున్న కోచ్ బి.ఏ. లక్ష్మణ్ దేవ్ ను అందరూ ప్రశంసించారు.





ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శంఖబత్రబాగ్చి మాట్లాడుతూ ఎన్నో కర్ర సాము ప్రదర్శనలు చూశానని,అయితే ఇక్కడ చూసిన ప్రదర్శనలు తనను అత్యంత ఆనందం ఇచ్చిందని అన్నారు. ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ కోసం ఇటువంటి యుద్ధకళలను తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పోలీస్ శాఖలో కూడా ఈ తరహా సంప్రదాయ యుద్ధకళలకు ప్రోత్సాహం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నేటి యువత ఎక్కువ సమయం సెల్‌ఫోన్లకే పరిమితమవుతున్న సమయంలో,చిన్నపిల్లలు సంప్రదాయ కళల్లో నైపుణ్యం ప్రదర్శించడం ఎంతో ప్రేరణనిస్తోందని సీపీ పేర్కొన్నారు.కోచ్ బి.ఏ. లక్ష్మణ్ దేవ్ మాట్లాడుతూ,గత ఎన్నో సంవత్సరాలుగా సెంట్రల్ పార్క్‌లో అనేకమంది విద్యార్థులకు కర్ర సాము, కత్తి సాము వంటి సంప్రదాయ యుద్ధకళలను నేర్పిస్తున్నానని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన వీఎంఆర్డీఏ చైర్మన్,కమిషనర్ సెక్రటరీ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతరించిపోతున్న ఈ కళలను తిరిగి జీవింపజేయడంలో తల్లిదండ్రులు చూపుతున్న ఆసక్తి తనకు ఎంతో సంతృప్తినిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నయ్య పులి పేరెంటి, ఎం.ఎన్.ఆర్ ఎన్.నాగేశ్వరరావు (ఎన్‌ఎన్‌ఆర్), ఆడారి కిషోర్, మాణిక్యాలరావు,సీనియర్ పాత్రికేయులు ఎల్లేశ్వరావు తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏయూ పురుషులు, మహిళల హాకీ జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల, మహిళల, హాకీ జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్, డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఎ. పల్లవి హాకీ క్రీడాకారులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ పురుషుల, మహిళలు హాకీ జట్టు సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి పోటీల్లో ఆంధ్రాయూనివర్శిటి తరపున పాల్గొంటారని తెలిపారు. పురుషుల హాకీ పోటీలు జనవరి13 నుంచి 19 వరకు చెన్నై సత్యభామ యూనివర్శిటిలో జరుగుతాయని, మహిళలు హాకీ పోటీలు జనవరి 15 నుంచి 19 వరకు చెన్నై సత్యభామయూనివర్శిటిలో జరుగుతాయన్నారు. పురుషుల జట్టుకు హాకీ కోచ్ గా చిన్నప్పారావు, మేనేజర్ గా కె. దుర్గారావు, మహిళల హాకీ కోచ్ గాఎం. వసంతి వ్యవహరిస్తారన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ ను వినియోగించుకోండి

**– రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు**



**ఆరిలోవ, జనవరి 10, మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వం ఉజ్వలా పథకం లో భాగంగా గ్యాస్ కనక్షన్ లేని పేద కుటుంబానికి ఉచితంగా ఫుల్ సిలెండర్, గ్యాస్ స్టవ్, రెగ్యులేటర్, గ్యాస్ పైపు ను సుమారు 5వేల రూపాయలు విలువ చేసే కనెక్షన్ ను సావేరా గ్యాస్ ఏజెన్సీ వారు విశాలాక్షి నగర్ లో 80 మంది లబ్దిదారులు కు రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో సావేరా గ్యాస్ ఏజెన్సీ డీలర్ ఒమ్మి నిర్మల కుమారి, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గోస్తనీ విద్యాపీట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**పద్మనాభం, జనవరి 10, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో గోస్తని విద్యాపీట్ పాఠశాల నందు అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు ను పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు జరుపుకున్నారు. గోస్తని స్కూల్ అధినేత కాళ్ల సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైనవి, అందమైన రంగులతో ముగ్గులు వేసి భోగిమంటలతో స్వాగతం పలికారు. ముఖ్యంగా కోడిపందాలు, ఉట్టి కొట్టడం, భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా వివిధ సాంస్కృతి కార్యక్రమాలు, ఎడ్ల బండి పై విద్యార్థిని విద్యార్థులు తిరగటం, కోలాటం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోస్తని స్కూల్ డైరెక్టర్ కాళ్ళ మనోహర్, ప్రిన్సిపల్ ఎం పైడిరాజు, ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## యువత వివేకనందుని ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పీ దామోదర్



**నెల్లిమర్ల, జనవరి 10, మేజర్ న్యూస్ :** యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. విజయనగరంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. దవళ లక్ష్మణరావుని ఎస్పీ దామోదర్ సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ యువత క్రమశిక్షణ, సేవాభావం, నైతిక విలువలతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. యువతే దేశ భవిష్యత్తు అని సరైన మార్గంలో నడిచినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని చెప్పారు. ట్రాన్స్ ఫోర్టు డిటి మణి కుమార్, జిల్లా యువజన శాఖ అధికారి భరత్ కుమార్, సెట్విజ్ సీఈఓ వి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## వెంకట పద్మ మోడ్రన్ రైస్ మిల్లును పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్

**– ట్రక్ షీట్ క్లోజ్ చేయకపోవడంపై ఆగ్రహం**





**బాడంగి, జనవరి 10 (మేజర్ న్యూస్) :** బాడంగి ఎత్తు బ్రిడ్జి సమీపంలో గల శ్రీ వెంకట పద్మ మోడ్రన్ రైస్ మిల్లును జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ నెల 7వ తేదీన వచ్చిన లోడ్‌కు సంబంధించిన ట్రక్ షీట్‌ను ఇప్పటికీ ఎందుకు క్లోజ్ చేయలేదని మిల్లు నిర్వాహకులను ప్రశ్నించారు.ధాన్యం లోడు కోడూరు నుంచి రావాల్సి ఉందని మిల్లు నిర్వాహకులు వివరణ ఇచ్చారు. అయితే కోడూరు నుంచి బాడంగి రైస్ మిల్లుకు రావడానికి కేవలం 30 నిమిషాల సమయం మాత్రమే పడుతుందని, ఈరోజు 10వ తేదీ అయినప్పటికీ లోడు ఎందుకు రాలేదని జాయింట్ కలెక్టర్ ప్రశ్నించారు. వెంటనే మిల్లు యాజమానిని రైతులకు ఫోన్ చేసి లోడు ఎక్కడ ఉందో, ఎప్పుడు వస్తుందో తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మిల్లులోని ధాన్యం నిల్వలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ట్రక్ షీట్ వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని స్పష్టంగా సూచించారు. గతంలో ఇదే రైస్ మిల్లులో రైతుల నుంచి 100 కిలోల బస్తాకు అదనంగా 10 కిలోల ధాన్యం తూయించుకుంటున్నారనే ఆరోపణలతో, డిసెంబర్ 7వ తేదీన జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, సీపీఎం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించిన విషయం గమనార్హం. ఈ మిల్లును పరిశీలించడానికి ముందు జాయింట్ కలెక్టర్ మండలంలోని ముగడ, కోడూరు గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వరప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేళ ఇంత నిర్లక్ష్యమా..?



**బొబ్బిలి, జనవరి 10: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మార్కెట్ జంక్షన్‌లో కొద్ది మొత్తం రోడ్డు పాడైతే కొత్త రోడ్డు(చిన్నది)వేసిన తర్వాత మిగిలిన వేస్టేజ్‌ని అక్కడే విడిచి పెట్టడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. పది రోజుల క్రితం పాత కల్వర్టు పాడవడంతో కొత్తగా నిర్మాణం చేపట్టారు. దాని మీదగా భారీ వాహనాలు వెళ్ళకూడదని వేస్ట్ మెటీరియల్ ను అడ్డంగా వేయడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి పండుగ వేళ మున్సిపాలిటీ ఇంత నిర్లక్ష్యమా అని పాదచోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**తెర్లాం, జనవరి 10 మేజర్ న్యూస్ :** రానున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం స్థానిక అంగన్వాడి కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని మిన్నంటాయి. ఈ సందర్భంగా అంగనవాడి కేంద్రం బి 5 లో కార్యకర్త వై శ్రీదేవి ఆధ్వర్యంలో భోగిమంటలు ప్రీ స్కూల్ పిల్లల చేత వివిధ రకాల వేషధారణలో చేయడం వలన ఆ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముందస్తు సంక్రాంతి సంబరాలు చిన్నారుల చేత పలు రకాల నృత్య గీతాలు సంక్రాంతి పాటలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో అంగన్వాడీ కార్యకర్తలు వై.శ్రీదేవి వి.సింహాచలం, జి.లక్ష్మి అమరపు సుజాత దమయంతి గీత విజయభారతి పలువురు కార్యకర్తలతో పాటు ఆయాలు గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# మెంటాడకు జూనియర్ కళాశాల

**– మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ – నైతిక విలువలకు తరగతి గది పునాది కావాలని వ్యాఖ్య**

**– అదనపు గదులు ప్రారంభం, రెండు రోడ్లకు శంకుస్థాపన – రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ**

**– 200కోట్లుతో సాలూరు నియోజకవర్గం అభివృద్ధి**





**మెంటాడ, జనవరి 9 (మేజర్ న్యూస్) :** గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మెంటాడ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు నూతనంగా నిర్మించిన మెంటాడ హైస్కూల్ అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం, 11 గంటలకు గురమ్మవలస గ్రామంలో మెటల్ రోడ్ శంకుస్థాపన, 11:30 గంటలకు బుచ్చిరాజుపేట గ్రామంలో సీసీరోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల టీడీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ మెంటాడలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

స్థానిక హైస్కూల్‌లో కోటి అరవై లక్షలతో నిర్మించిన అదనపు తరగతి భవనాలను ప్రారంభించిన అనంతరం గురమ్మవలసలో మెటల్ రోడ్డు, బుచ్చిరాజుపేటలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. స్థానికులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు, హైస్కూల్‌కు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యానికి హామీ ఇచ్చారు. అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సత్ప్రవర్తన, నైతిక విలువలకు తరగతి గదే పునాది కావాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలు, చెడు సావాసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా జాతికి అందించే బృహత్తర బాధ్యత గురువులపై ఉందని తెలిపారు. తల్లి, దండ్రులకు చెప్పలేని పని తప్పుడు పనిగా భావించాలని, ఏపని చేసినా తల్లికి చెప్పాలని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష ప్రాధాన్యమిస్తోందన్నారు. సంపద సృష్టి ద్వారా అభివృద్ధి, సంక్షమం రెండుకళ్ళుగా ముందుకు వెళ్తోందని చెప్పారు.

అర్హులందరికి న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూముల రీసర్వే పేరుతో వైసీపీ ప్రభుత్వం గందరగోళం సృష్టించిందని చెప్పారు. ఈనేపథ్యంలో తప్పులను సరిచేస్తూ ప్రభుత్వం మీభూమి-మీ హక్కు కార్యక్రమం కింద యాజమాన్య హక్కులతో రాజముద్రతో కూడిన ఆధునిక టెక్నాలజీ కలిగిన కొత్త పట్టాదారు పుస్తకాలు అందజేస్తోందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. రైతులు పాసుపుస్తకాలు నుంచి స్మశానాలు వరకు జగన్ బొమ్మను వేసుకున్నారని, తిరుమల లడ్డులో నెయ్యి కల్తీ, పరకామనిలో దోపిడీ, కొండపై మద్యం సీసాలు వేసిన ఘనత వైసీపీ నాయకులు చెల్లిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలపై అరా తీయగా, స్థానికులు అన్నీ అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. 200 కోట్లతో సాలూరు నియోజకవర్గం అభివృద్ధి చేపట్టినట్లు చెప్పారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో అన్ని పంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు టీడీపీ వసంకావాలని టీడీపీ కార్యకర్తలకు పిలుపినిచ్చారు. ముందుగా రైతులకు పాసు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీఓ సుదర్శన్, మండల టీడీపీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు, గెద్ద అన్నవరం, ముసలినాయుడు, ఆర్నిపల్లి సత్యం, తాడ్డి తిరుపతి, రెడ్డి ఎర్నాయుడు, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో 8 మంది అరెస్టు.. 15 కేజీల గంజాయి స్వాధీనం



**రామభద్రపురం, జనవరి 10 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని కొట్టక్కి చెకోపోస్టు వద్ద శుక్రవారం సాయంత్రం మోటారు బైకులపై గంజాయి రవాణా చేస్తున్న 8 మందిని అరెస్టు చేసి వారి నుంచి 15.750 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.నారాయణ రావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం ఆయన విలేఖర్లతో సమావేశం నిర్వహించారు. ఒడిషా రాష్ట్రం సుంకి నుంచి 3 బైకుల ద్వారా ఈ గంజాయిని తరలిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు వీరిని దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. ఈ రవాణా చేస్తున్నవారు ఆయా ప్రాంతాల్లో విక్రయాలు చేయడంతో పాటు వీరు కూడా గంజాయి వినియోగిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. కొద్దికొద్దిగా పొట్లాలు చేసి ఆయా గ్రామాల్లో యువతకు విక్రయిస్తున్నారని తెలిపారు. అరెస్టు అయిన వారిలో పార్వతీపురం మన్యం జిల్లా చాకలివీధికి చెందిన చీపురుపల్లి కనకరాజు (ప్రేమ్కుమార్), చీపురుపల్లికి చెందిన సాకేటి రాము సోనీకుమార్, పాలవలస శివకుమార్, బత్తిన నితీష్కుమార్, రాజాంకు చెందిన ఎస్. సాయికుమార్, వంగరకు చెందిన గాడి ప్రదీప్, మన్యం సాలూరుకు చెందిన మేడిశెట్టి వ ఎణి, పెదపాలు అజయ్‌ను ఉన్నారని తెలిపారు. వీరికాకుండా మరో ఏడుగురు పరారీలో ఉన్నారని, త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు. గంజాయి మత్తుకు అలవాటు పడడంతో వీరు గత కొంతకాలంగా అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారని తెలిపారు. గంజాయితోపాటు మూడు బైకులు, రూ.1600 నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శనివారం రిమాండ్ నిమిత్తం సాలూరు కోర్టుకు తరలించామని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో యువత గంజాయికి అలవాటు పడితే బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు గంజాయి నిరోధానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కొన్ని గ్రామాల్లో నిఘా కూడా పెట్టామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐ కే.అప్పారావు, పోలీసులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు ఆగవు అధికారులు అడగరు..

**– తాహసిల్దార్ ఫిర్యాదు చేసిన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట, జనవరి 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ పెరిగిందని, అధికారులు నిర్లక్ష్యం దానికి తోడైందని, ఆక్రమణలు అడ్డుకోవడంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని, నరసన్నపేట నియోజకవర్గ వైసిపి యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి సభ్యులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వ్యాఖ్యానించారు. తామరపల్లి లో జరుగుతున్న ఆక్రమణ పై తాహసిల్దారును ప్రశ్నించిన చైతన్య ఇటీవల పట్టణంలో జరుగుతున్న పలు ఆక్రమణలపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలు,చెరువులు కూటమి నాయకుల అండతో కబ్జాలకు పాల్పడుతున్నారని, అడ్డుకోవడంలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, తహసిల్దార్ కార్యాలయం రెవెన్యూ విధులు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని, రాజకీయ నాయకుల పలుకుబడితో చేస్తున్న ఆక్రమణలను అడ్డుకోకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని చైతన్య అన్నారు. అధికారులు ప్రభుత్వాస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చైతన్యతో పాటు ఎంపీపీ ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు కేసిహెచ్చి గుప్తా, వాన గోవిందరావు ముచ్చ గణేష్, బుద్దల రాజశేఖర్, నేతింటే రాజేశ్వరరావు, బొబ్బరి ఈశ్వరరావు, డి జయ ప్రకాష్, సతివాడ రామినాయుడు, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులే విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శకులు

**: ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, జనవరి 10, మేజర్‌న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు ప్రధానోపాధ్యాయులేనని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ స్పష్టం చేశారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిరంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 75 వసంతాల వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాస నాయుడు, వ్యాపాడ చిరంజీవిలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులంటే ఎంతో గౌరవమని, ప్రతి ఏడాది తమ కుటుంబంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. గతంలో పంచాయతీ స్థాయిలో, ఎంపీపీ స్థాయిలో ఉపాధ్యాయులను గౌరవిస్తూ కార్యక్రమాలు నిర్వహించామని, ప్రస్తుతం ఎమ్మెల్యేగా నియోజకవర్గ స్థాయిలో కూడా ఉపాధ్యాయులను గౌరవిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. సకాలంలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ విజయవంతం చేసిన ఘనత ప్రధానోపాధ్యాయులదేనని పేర్కొన్నారు. వేలాదిమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రధానోపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. హెచ్‌ఎంలకు డిప్యూటీ డీఈఓగా పదోన్నతి కల్పించాలి, ఆన్లైన్ పనుల కోసం పాఠశాలల్లో డిజిటల్ అసిస్టెంట్ నియమించాలి, నాన్ టీచింగ్ స్టాఫ్ రేషనలైజేషన్ చేయాలి వంటి అంశాలను వారు తెలియజేశారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు వచ్చే ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో విద్యాశాఖ మంత్రికి వినతిపత్రం అందజేస్తానని, అవసరమైతే అసెంబ్లీలో కూడా ఈ అంశాలపై మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మెరుగైన సంస్కరణలు అమలయ్యాయంటే అందుకు ప్రధానోపాధ్యాయుల కృషి కీలకమని తెలిపారు. అనంతరం వివిధ సేవలు అందించిన పూర్వ ప్రధానోపాధ్యాయుల సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘ ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ సాగక...

**– పారిశుధ్యం పడకేసింది.. – స్పందించని అధికారం.. – ఆశ్చర్యంలో జనం..**





**నరసన్నపేట, జనవరి 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పడకేసిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ పరిధిలోని పలు వీధులలో చెత్త సేకరణ ఆగిపోయిందని అంటున్నారు. నిరంతరము రద్దీగా ఉండే వీధుల్లో సహితం చెత్త నిలువలు దర్శనమిస్తున్నాయి. సంక్రాంతి శోభతో ఉండవలసిన వీధులలో చెత్త దర్శనముతో దుర్గంధం వెదజల్లుతుంది. పారిశుధ్య నిర్వహణలో పర్యవేక్షణ కొరబడిందని పట్టణ ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల సహితము పారిశుధ్య నిర్వహణపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. స్థానిక గాంధీ నగర్ ప్రాంతంలో చెత్త సేకరణ గత మూడు రోజుల నుండి జరగడం లేదు. నిలువ చేసిన చెత్తను గృహ యజమానులు బహిరంగ ప్రదేశాల్లో వేయడంతో పందులు వాటిని చిన్న భిన్నం చేస్తున్నాయి. దాంతో పరిసర ప్రాంతాల దుర్గంధ భరితంగా మారిపోతున్నాయి. ఒకరోజు కాకపోతే మరుసటి రోజు కైనా చెత్తను తరలించాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తిని గ్రామపంచాయతీ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తుంటే, నరసన్నపేట మేజర్ పంచాయతీలో మాత్రం చెత్త పేరుకుపోవడం పట్ల పట్టణ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులైన స్పందించాలని, అధికార యంత్రాంగం ప్రజల ఆరోగ్యాన్ని కనీస బాధ్యతగా పట్టించుకోవాలని పట్టణ ప్రజలు, నాయకులు, ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.




# సిక్కోల్‌లో 5 కొత్త అమృత్ భారత్ సర్వీసు హాల్టులు



**శ్రీకాకుళం, జనవరి 10, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా రైలు ప్రయాణీకులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుభవార్త తీసుకువచ్చారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంత రైలు కనెక్టివిటీకి తాజా కేటాయింపులు, హాల్టులు భారీ ఊరటను కలిగించనున్నాయి. కొత్తగా 5 అమృత్ భారత్ రైళ్ల కు పలు ప్రాంతాలలో హాల్ట్ లను కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో కీలక రైలు మార్గమైన న్యూ జల్పైగురి హౌరా బెంగళూరు కారిడార్‌ను మరింత బలోపేతం చేస్తూ, ప్రయాణికులకు సరసమైన ధరల్లో ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో వారానికి ఐదు అమృత్ భారత్ రైళ్లను ప్రవేశపెట్టారు. ఈ రైళ్ల ద్వారా సామాన్య ప్రజలు, ఉద్యోగార్థులు, విద్యార్థులు, వ్యాపార ప్రయాణికులకు గణనీయమైన లాభం చేకూరనుంది. శ్రీకాకుళం, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లకు స్టాపేజీలతో ఈ కొత్త రైళ్లు రానుండటంతో, విద్య, ఉపాధి, వ్యాపార అవసరాలకు బెంగళూరు, కోల్‌కతా వెళ్లే జిల్లా ప్రజలకు లబ్ధి చేకూరనుంది. ఈ రైళ్ల కేటాయింపు, హాల్టుల విస్తరణ కోసం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విశేష ప్రయత్నం చేశారు. నిత్యం రైల్వే మంత్రిత్వ శాఖతో, వివిధ స్థాయిల అధికారులతో సంప్రదింపులు జరపడంతో పాటు, రైల్వే డివిజనల్ స్థాయి సమీక్షల్లో సైతం ప్రత్యేకంగా ప్రస్తావించేవారు. తాజా కేటాయింపు తో ఆనందం వ్యక్తం చేసిన రామ్మోహన్ నాయుడు ప్రపంచస్థాయి సౌకర్యాలతో కూడిన అమృత్ భారత్ రైళ్లు కనెక్టివిటీ, కంఫర్ట్, యాక్సెసిబిలిటీని మరింత మెరుగుపరుస్తాయనీ రామ్మోహన్ నాయుడు అన్నారు. భారతీయ రైల్వేను ఆధునికత వైపు మలిచే ఈ ఈ సర్వీసులను శ్రీకాకుళం జిల్లా ప్రజలకు చేరువ చేస్తూ.. మరింత సౌకర్యం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేటాయింపు లో పూర్తి తోడ్పాటు అందించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రయాణికులు ఈ కొత్త సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని రామ్మోహన్ నాయుడు కోరారు.. కాగా నూతనంగా మంజూరైన హాల్టులు, రైళ్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. – 16597/98 ఎస్ఎంవిబి బెంగళూరు–అలీపుర్‌ద్వార్ (శ్రీకాకుళం, పలాసలో ఆగుతుంది) – 16107/08 తాంబరం–సంత్రగాచి (శ్రీకాకుళం, పలాసలో ఆగుతుంది) – 20603/04 నాగర్‌కోయిల్–న్యూ జల్పైగురి – 20609/10 ట్రిచీ–న్యూ జల్పైగురి – 16223/24 ఎస్ఎంవిబి బెంగళూరు–రాధికాపూర్ (శ్రీకాకుళం, పలాస, సోంపేట, ఇచ్ఛాపురంలో ఆగుతుంది).

# రాగోలు ప్రధాన రహదారి కాల్వ పనులు పరిశీలన



**శ్రీకాకుళం జనవరి 10 మేజర్ న్యూస్:** శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు పంచాయతీ ప్రధాన రహదారిలో జరుగుతున్న కాలువ పనులు ఎమ్మెల్యే శంకర్ స్వయంగా పరిశీలించారు. భవిష్యత్తులో రాగోలు పంచాయితీ మురుగునీరు ప్రవహించేందుకు ప్రధాన కాలువ సక్రమంగా నిర్మించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలువ లైన్ అలైన్మెంట్ చూసుకొని సక్రమంగా కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాగోలు గ్రామపంచాయతీ తెదేపా సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల భద్రత పట్టని ఉత్సవాలు ఎందుకు?

**శృంగవరపుకోట, జనవరి 1, మేజర్‌న్యూస్:** రహదారి భద్రతా ఉత్సవాలు దేశమంతా జరుగుతున్నా శృంగవరపుకోట పట్టణములో ఈ ఉత్సవాలు శాఖలకే పరిమితమై రహదారి భద్రతను మాత్రం గాలికి వదిలేసారు. స్థానిక ఆర్.టి.సి. శాఖవారు కూడా తమ సంబరాలను పార్శిల్లుకు, ర్యాలీ, కరపత్రాల పంపిణీకే పరిమితం చేసి ప్రధాన రహదారి భద్రత పట్ల మిన్నకున్నారు. నిజానికి ఈ మాసంలో ఆర్.టి.సీ, పోలీసు శాఖ, స్థానిక అధికారులు అంతా రహదారి భద్రతా చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించవలసిన ఉంది. ఇంతవరకూ రహదారి సమస్యల పైన దృష్టిసారించకపోయినా ఈ సందర్భంగానైనా అధికారులు శ్రద్ధచూపించాలని ప్రజల ఆకాంక్ష. సమస్యలివిగో...ఆర్.టి.సి.అవుట్ గేట్ మలుపు వద్ద కాంక్రీట్ శిథిలాలు, దుకాణాల కారణంగా ప్రధాన రహదారి కొన్ని అడుగుల మేర కుచించుకుపోయింది. గత ఏడాది సరిగ్గా ఈ ప్రదేశంలోనే ఒక ప్రైవేటు పాఠశాల బస్సు మలుపు తిప్పుతుండగా రహదారి యిరుకై ఓ నడివయసు బాటసారి తప్పించుకునే అవకాశం లేక బస్సు చక్రాలు కిందపడి మరణించాడు. ఇప్పటికీ ఆ కాంక్రీటు శిథిలాలు అలానే ఉన్నాయి. ఆర్.టి.సి.ఇన్ గేటు మలుపు వద్ద కల్వర్టు కారణంగా రహదారి చాలా యిరుకుగా ఉంటుంది. అదే మలుపు వద్ద పెద్ద పెద్ద హోర్డింగులను నిలబెట్టడం కారణంగా రహదారి మలుపు మరింత ఇరుకవుతుంది. అంతేకాకుండా అనధికారికంగా కల్వర్టు వద్ద కడప పలకలతో శాశ్వత నిర్మాణాలను చేపట్టి దుకాణాన్ని విస్తరించినా అడిగే అధికారి లేడు. ఆర్.టి.సి.వారు అద్దెలకిచ్చిన దుకాణ సముదాయాల హోర్డింగులు, అనుమతికి మించి విస్తరించిన షెడ్డులు రహదారిని చాలావరకు ఆక్రమించాయి. మరోపక్క కాంప్లెక్స్ ఎదురుగా ఇటీవల కాలువల నిర్మాణ సమయంలో రహదారి స్థలాన్ని ఆక్రమించి కట్టిన షెడ్ లు తొలగించినా మరలా ఎప్పటిలాగే వాణిజ్య ప్రకటనల, వ్యాపార దుకాణాల హోర్డింగులు రహదారిని, వెర్జ్ ను ఆక్రమించి పాదచారులకు నడిచే త్రోవలేకుండా చేస్తున్నాయి. ఈ హోర్డింగులు వెంటనే తొలగించకపోతే రేపు షెడ్లు నిర్మిస్తే ప్రశ్నించలేని పరిస్థితిలో పంచాయితీ ఇరకాటంలో పడ్డం ఖాయం. పదుల సంఖ్యలో ఉన్న కళాశాలల, పాఠశాలల విద్యార్థులు, చుట్టుపక్కల ప్రాంతాల




నుండి వచ్చే ప్రజలతో అరకు- విశాఖ, విజయనగరం రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. రహదారుల అంచులు ఆక్రమణలకు గురికావడం కారణంగా వాహనాల నిలిపివేతకు ఎక్కడా చోటు ఉండడంలేదు. పార్కింగ్ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా ఆటోలు రెండు మూడు వరుసల్లో నిలపడం, పాఠశాలల బస్సుల పార్కింగ్ ప్రధాన రహదారులు పైనే చేయడం, నడిచే వారికి, వాహనదారులకు కూడా మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని చోట్ల ఆటోలను నెలల తరబడి పార్కింగ్ చేసి ఉంచినా వాటి గురుండి పోలీసు శాఖవారు దృష్టి పెట్టకపోవడం శోచనీయం. కొంతమంది బడాబాబులు కాలువలను ఆక్రమించి రహదారి వెర్జ్ ను కూడా ఆక్రమించి ఇనుప కంచెలను నిర్మించినా ఆర్.అండ్.బి.శాఖవారు గాని, రెవెన్యూ శాఖవారు గానీ పట్టించుకోవడం లేదు. ప్రధాన పంట కాలువలను శిథిలాలతో మూసివేసి, రహదారిని, ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ప్రదేశాలను ఆక్రమించి దుకాణాలను ఏర్పాటుచేస్తున్నా ఇవేమీ పట్టనట్లు విద్యుత్ సరఫరాను కేటాయిస్తున్న విద్యుత్ శాఖ వారికి రహదారి భద్రత విషయములో బాధ్యత లేదా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఏది ఏమయినా 37వ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా నయినా శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి రహదారులను భద్రంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు చేబడతారని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఏపిసెట్ బ్రోచర్ ఆవిష్కరణ

**- ఫిబ్రవరి 9 వరకు దరఖాస్తు గడువు**

**-మార్చి 28,29 తేదీలలో పరీక్షలు**



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 10, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపి సెట్-2025 బ్రోచర్ను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆన్లైన్ విధానంలో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. మార్చి 28,29 తేదీలలో ఏపీసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఏపీసెట్ ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన అభ్యర్థులు సత్వరం ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జె రాజు తెలిపారు. జనరల్ విభాగంలో రూ.16వందలు, బి.సి,ఈడబల్యూఎస్ విభాగాలలో రూ 13వందలు ఎస్.సి, ఎస్టీ, పిడబల్యూడి, ఇతరులు రూ.9వందలు దరఖాస్తు రుసుముగా చెల్లించాలి. పూర్తి ఆంధ్రాయూనివర్సిటీ.ఈడి యూ డాట్ ఇన్ ఏ పి ఎస్ ఈ ట్ డాట్ నెట్ డాట్ ఏపీ సెట్లో మొత్తం 30 సబ్జెక్టులలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆన్లైన్ విధానంలో ఫిబ్రవరి 9వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ. 2 వేలు అపరాధ రుసుముతో ఫిబ్రవరి 25వ తేదీ వరకు, రూ 5 వేలు అపరాధ రుసుముతో దరఖాస్తులను మార్చి 5వ తేదీ వరకు స్వీకరిస్తారు. హాల్ టికెట్లను మార్చి 19వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చును. నూతనంగా ఆవిష్కరించిన బ్రోచర్ను వెబ్సైట్లో ఉంచనున్నారు. దీనిలో పరీక్ష విధానం, పరీక్ష అర్హతలు, రిజర్వేషన్ విధానాలు, దరఖాస్తు విధానం, దరఖాస్తు రుసుములు, పరీక్ష కేంద్రాలు, అడ్మిట్ కార్డు, ఆన్సర్ కీ, ఫలితాలు, సర్టిఫికేషన్ తదితర అంశాలను దీనిలో సవివరంగా పొందుపరిచారు. దరఖాస్తు చేసే వారికి అవసరమైన సమాచారం సమగ్రంగా ఈ బ్రోచర్లో పొందుపరిచారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ఏపీసెట్ స్టీరింగ్ కమిటి మెంబర్ ఆచార్య కె. రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, **జనవరి 10, మేజర్‌న్యూస్:** ప్రజలకు మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వము యొక్క ప్రథమ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పెందుర్తి జోన్ 88 వార్డు పరిధిలో సుమారు రూ. 2.94 కోట్ల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక ను అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగా జీవీఎంసీ నిధులతో 88 వ వార్డులో దువ్వాడ సెక్టార్ - 1 లో సుమారు రూ. 49.95 లక్షలతో కళ్యాణ మండపం, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ బరియల్ గ్రౌండ్ నుండి తర్ల వానిపాలెం రైల్వే బ్రిడ్జి వరకు సుమారు రూ. 19.97 లక్షల తో సిసి రోడ్డు, మంగళ పాలెం లో సుమారు రూ. 19.96 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, సిసి కాలువలు, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ టిడ్కో ఇళ్ల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు రూ.19.98 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ వెనుక నుండి టిడ్కో ఇళ్ళ వరకు సుమారు రూ. 19.96 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి, అదే ప్రాంతంలో సుమారు రూ. 49.90 లక్షల వ్యయంతో బరియల్ గ్రౌండ్ నిర్మాణానికి,



దువ్వాడ సెక్టార్ 1 లో సుమారు 19.99 లక్షల వ్యయంతో ఎస్ డబ్ల్యూ కాలువ, సిసి కల్వర్టు నిర్మాణానికి, అలాగే వార్డులో మంచి నీటి విభాగానికి సంబంధించి సుమారు రూ. 95 లక్షల వ్యయంతో పాత పైపుల స్థానంలో నూతనంగా పైపులు అమర్చుట మొదలైన పనులకు శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన చేపట్టి నిర్ణీత సమయానికే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.

# 230 కోట్లతో విశాఖ పోర్ట్ అభివృద్ధి

**• నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన • పోర్ట్ అభివృద్ధి కి కేంద్రం కట్టుబడి ఉంది • ప్రాజెక్టుల శంకుస్థాపన కు ముఖ్య అతిథిలుగా హాజరైన ఎమ్మెల్యేలు,ఎంపీ**




**విశాఖ సిటీ, జనవరి 1, మేజర్‌న్యూస్:** దేశ సముద్రరంగ అభివృద్ధిలో విశాఖ పోర్ట్ అథరిటీ కీలక అడుగులు వేస్తోంది.భద్రత, మౌలిక సదుపాయాలు, పరిపాలన,నివాస సౌకర్యాల బలోపేతమే లక్ష్యంగా విశాఖ పోర్ట్ అథరిటీ చేపట్టిన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర పోర్టులు, నౌకాశ్రయాలు మరియు జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ శనివారం శంకుస్థాపన చేశారు. సాలిగ్రాంపురంలోని సాగరమాల కన్వెన్షన్స్ వేదికగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నాలుగు ప్రాజెక్టుల ద్వారా పోర్ట్ కార్యకలాపాల్లో భద్రతను మరింత పెంచడంతో పాటు,ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. మొత్తం రూ.230 కోట్లకు పైగా వ్యయంతో ఈ ప్రాజెక్టులు అమలు కానున్నాయి. ప్రాజెక్టుల వివరాలను పరిశీలిస్తే, రూ.52.23 కోట్ల వ్యయంతో ఎల్పీజీ బెర్త్ వద్ద అగ్నిమాపక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు.అలాగే రూ.35.87 కోట్లతో ఓఆర్ఎస్ డ్రైడాక్‌ను ఆధునికీకరించి నౌకల మరమ్మత్తుల సామర్థ్యాన్ని పెంచి,ఆదాయ వనరులను విస్తరించనున్నారు. గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో రూ.97.70 కోట్ల వ్యయంతో జీం9 అంతస్తుల డా. బి.ఆర్. అంబేద్కర్ పరిపాలనా భవనాన్ని నిర్మించనున్నారు. అదేవిధంగా రూ.44.20 కోట్లతో హార్బర్ పార్క్‌లో పోర్ట్ ఉద్యోగుల కోసం నివాస అపార్ట్మెంట్ల నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను స్వాగతించిన విశాఖపట్నం పోర్ట్ అథరిటీ చైర్పర్సన్ డా.ఎం. అంగముత్తు, ఈ ప్రాజెక్టులు పోర్ట్ అధికారులు, ఉద్యోగుల పని పరిస్థితులు మరియు నివాస సౌకర్యాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని తెలిపారు.ఆధునిక పరిపాలనా భవనం ద్వారా సమర్థవంతమైన పాలన సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖ అందమైన నగరమే కాకుండా రాబోయే కాలంలో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందబోతోందని పేర్కొన్నారు. నగరం చుట్టుపక్కల పరిశ్రమలు వేగంగా స్థాపించబడుతున్నాయని తెలిపారు.నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ, సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న విశాఖ పోర్ట్ అథరిటీ యాజమాన్యాన్ని అభినందించారు. సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఇదే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. షిప్పింగ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ,మారిటైమ్ ఇండియా విజన్ మరియు అమృత్ కాల్ విజన్‌లో పోర్టుల రంగానికి సంబంధించిన లక్ష్యాలు స్పష్టంగా నిర్దేశించబడ్డాయని తెలిపారు. కార్గో సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి అవసరమని, ఇందుకోసం పీపీపీ, బీఓటీ ఆపరేటర్లు సహా అన్ని స్టేక్‌హోల్డర్లతో సమన్వయం కీలకమన్నారు.ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, నగర అభివృద్ధిలో విశాఖ పోర్ట్ ఎప్పటికీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. చేపడుతున్న ప్రాజెక్టులు నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజల ప్రయోజనార్థం అమలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, పోర్ట్ అభివృద్ధికి మద్దతు ఇస్తున్న విశాఖ ప్రజలను అభినందించారు. రాబోయే సంవత్సరాల్లో విశాఖపట్నం పోర్ట్ 100 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహణను అధిగమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోనే ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పోర్టులలో విశాఖపట్నం పోర్ట్ ఒకటిగా నిలిచిందని, ప్రపంచ టాప్ 100 పోర్టులలో స్థానం దక్కించుకున్నదని తెలిపారు. ప్రధాని దృష్టికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సముద్రరంగ అభివృద్ధికి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథరిటీ నిధులతో శిక్షణ పొందిన సిఐఎంఎస్ విద్యార్థులకు మంత్రి కోర్సు పూర్తి ధ్రువపత్రాలు మరియు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సిఐఎంఎస్ మరియు ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కొండపైన నాటు సారా తయారీ చేస్తున్న స్థావరంపై దాడి

**- 800 లీటర్లు పులుపు ధ్వంసం**





**రావికమతం, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో గిరిజన గ్రామం చలి సింగం లో నాటు సారా తయారీ స్థావరంపై మాడుగుల సబ్ డివిజన్ ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర తో పాటు సిబ్బంది శనివారం దాడి చేశారు. దీనిలో నాటు సారా తయారికీ ఉపయోగించే ఎనిమిది వందల లీటర్ల బెల్లం పులుపు, 60 లీటర్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్న నాటు సారా కనుగొన్నమని ఉపేంద్ర తెలిపారు ఈ స్థావరం లో నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తులు లేనందున పులుపు,నాటు సారా ధ్వంసం చేసామని చెప్పారు రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండపైన ఉన్న చలిసింగం గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం అందిందని తెలిపారు. ఈ మేరకు తన సిబ్బందితో సరైన రహదారి లేని చలసింగం గ్రామానికి కాలినడకన చేరుకున్నామని సిఐ వివరించారు. నాటు సారా తయారు చేయడం విక్రయించడం నేరమన్నారు. అడవిలో అయిన నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం అందితే ఎంత కష్టమైనా అక్కడికి చేరుకొని స్థావరంలను ధ్వంసం చేస్తామన్నారు. తయారుదారులు దొరికిన యెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీనిలో పట్టుబడిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎన్టీఆర్ ఆసుపత్రిని అభివృద్ధి పదానికి తీసుకువెళ్దాం

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 10, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిని అభివృద్ధి పథంలోనికి తీసుకువెళ్దామని ఈ విషయంలో ఎటువంటి కార్యక్రమం చేపట్టడానికైనా తాను సిద్ధమని మాజీమంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు.ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ లో నూతనంగా ఆర్ హెచ్ ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ నిధులు 1 కోటి 40 లక్షల రూపాయలతో డి అడిక్షన్ సెంటర్, మదర్ ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్ మరియు మోడరన్ మార్చురీ రూమ్ మూడు భవనాల మంజూరైన సందర్భంగా ఈరోజు హాస్పటల్ అధికారులతో అభివృద్ధి కమిటీ తో సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ నూతనంగా నిర్మించే భవనాలు యొక్క ప్లానింగ్ సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం హాస్పిటల్ కి సంబంధించి, వివిధ ప్రాంతాలను వచ్చే పేషెంట్లకు ప్రైవేట్ హాస్పిటల్ దీటుగా సక్రమంగా, మెరుగైన వైద్యం అందివ్వాలని, వైద్యానికి సరిపడే మందులు అందించాలని అలాగే ఔషధాలు లోటు లేకుండా భర్తీ చేస్తూ ఉండాలని, హాస్పిటల్ పరిసరాల, రూములు, టాయిలెట్స్, పరిశుభ్రంగా ఉంచాలని, ముఖ్యంగా పరిశుభ్రత విషయంలో ఉపేక్షించేది లేదని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి డిఎంహెచ్ ఓ డాక్టర్ హైమావతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, తాడి శాంతి కుమారి రామకృష్ణ, గొర్లి శేఖర్, డాక్టర్ డి డి నాయుడు, ఉల్లింగల రమేష్ పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండ సీఎంఆర్ఎఫ్

**- 24 మంది లబ్ధిదారులకు రూ. 13.30 లక్షల చెక్కులు**

**పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న**



**నర్సీపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా రూ. 13,30,218 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఆపద సమయంలో నిరుపేదలకు అండగా నిలవడమే తమ బాధ్యతని స్పష్టం చేశారు. అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేదలకు ఈ నిధి ఒక వరంలా మారిందని ఆయన కొనియాడారు. నేడు చెక్కులు అందుకున్న వారిలో నాతవరం మండలానికి చెందిన 9 మంది, నర్సీపట్నం టౌన్ కు చెందిన 5 మంది, మాకవరపాలెం మండలానికి చెందిన 5 మంది, నర్సీపట్నం మండలానికి చెందిన ముగ్గురు, అలాగే గొలుగొండ మండలానికి చెందిన ఇద్దరు బాధితులు ఉన్నారని ఆయన వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, గత 19 నెలల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 136 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ. 1 కోటి 24 లక్షల 60 వేల భారీ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు స్పీకర్ గారు వెల్లడించారు. కేవలం నర్సీపట్నమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లోనూ ముఖ్యమంత్రి అత్యంత పారదర్శకంగా ఈ సాయాన్ని అందిస్తున్నారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పిటిసి రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు ఆర్.వై. పాత్రుడు, సుఖల అప్పలనాయుడు, అడిగర్ల నాని బాబు, పలువురు మండల నాయకులు మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడి పందాలకు రంగం సిద్ధం

**- వెంకటాపురంలో భారీగా సిద్ధం చేస్తున్న నిర్వహకులు**


**- లాటరీ బల్లల వేలం పాటలు? - పోలీసులకు సవాల్ గా మారిన సంక్రాంతి గోదావరి జిల్లాల బాటలో అనకాపల్లి**

**అనకాపల్లి, జనవరి 10, మేజర్‌న్యూస్:** పల్లెల్లో సంక్రాంతి సంచండి మొదలైంది. గోదావరి జిల్లాలతో అవకాపల్లి పోటీ పడుతుంది. పోటీ పడుతుంది అంటే అభివృద్ధి లో అనుకుంటే పొరపాటు పోటీ పడుతుంది కేవలం కోడి పందాలు జూదాలు లో మాత్రమే.అనకాపల్లి జిల్లాలో కోడి పందాలు కోసం బరులు సిద్ధం చేస్తున్నారు. పందెం రాయుళ్లు ఇతర ప్రాంతాల నుంచి బరిలో పోరాడేపుంజులను కొనుగోలు చేసి మరీ పోటీలకు సిద్ధం అవుతున్నారు. సంక్రాంతికి మరో ప్రత్యేక ఆకర్షణగా విఖీ లాటరీ బళ్లలు కూడా పెద్ద సంఖ్యలో



ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. కోడి పందాలు జరిగే చోట బాటర్ బల్లలు నిర్వహణ కోసం వేలం పాటలు కూడా జరుగుతున్నట్లు సమాచారం. గత ఏడాది ఎంమందిలి, పాయకరావుపేట నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈసారి ఇంకా భార్ స్థాయిలో నిర్వహించేందుకు ఇప్పటికీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. కూటమి నాయకుల కనుసన్నల్లో జరుగబోతున్న ఈ కోడి పందాలు, జూరాలు పోటీయులకు సవాల్ గా మారనుంది. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదాలు నిషేధం విధించామని నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు వెబుతుంటే.. గత ఏడాది కంటే భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజకీయ నాయకులు చెబుతుండటం విశేషం. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులతో ద్వితీయ శ్రేణి నాయకులు సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై చర్చలు జరిగినట్లు సమాచారం. వదరు సమావేశంలో ఎక్కడ పోటీలు నిర్వహిం దాలి, లాటరీ వేలం పాటలు, వాహనాల పార్కింగ్, టెంట్లు, అవసరమైన ఫర్నీచర్ లు, పోలీసుల దాడులు తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంక్రాంతి సంబరాలు, కోడి పందాలు అంశాలపై ప్రభుత్వం ఏదైనా ప్రకటన చేస్తుందా? అని అంతా ఆశక్తిగా ఎదురు చూస్తున్నారు. కోడి పందాలు మన పురాతన సంప్రదా యాలలో ఒక భాగమని, నిర్వహణ తప్పు కాదని రాజకీయ నేతలు వాదిస్తున్నారు. సంప్రదాయం సంగతి సరే. మరి పందెం కోళ్లపై వేలల్లో, లక్షలలో జరిగే అరిగే బెట్టింగుల సంగతి ఏమిటి? ఈ అంశాన్ని పక్కన పెడితే కోకి పంచాల వద్దనిర్వహిస్తున్న లాటరీ బల్లల పరిస్థితి ఏంటి ఇది పూర్తిగా చట్ట విరుద్ధం. బాటరీ బల్లం. నిర్వహణకు కొందరు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పోలీసులపై వత్తిడి తీసుకువస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కూటమి నాయకుల వత్తిడికి పోలీసులు తలొగ్గుతారా? లేద సిన్సియర్ గా తమడ్యూటీ తాము చేస్తారా? వేచిచూడాల్సిందే. ఈ సంక్రాంతి సంబరాల ఏర్పాట్లకు కూటమి నాయకులకు వైసీపీ శ్రేణులు కూడా సహకరిస్తుండడం కొసమెరుపు.

## పెదమదిన ప్రభుత్వ భూముల్లో అకేషియా మొక్కలు అక్రమంగా నరికివేత


GOVERNMENT OF ANDHRA PRADESH
FOREST DEPARTMENT

**బుచ్చయ్యపేట, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో పెదమదిన రెవెన్యూ ప్రభుత్వ భూముల్లో అకేషియా మొక్కలు అక్రమంగా నరికి వేస్తున్నారు. సర్వే నెంబరు 81 లో 40 ఎకరాల ప్రభుత్వ భూముల్లో అకేషియా మొక్కలు నరికి వేత కు దొడ్డి దారిన ప్రొసీడింగ్స్ లెటర్ తీసుకువచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారు. వాస్తవానికి మండల రెవెన్యూ అధికారి ఎటువంటి పబ్లిక్ నోటీస్ ఇవ్వకుండా ప్రొసీడింగ్స్ లెటర్ ఎలా తయారయ్యింది అన్నది ప్రశ్నార్థకం. విషయంలోకి వెళితే శనివారం ఉదయం పెదమదిన గ్రామంలో కొంతమంది తో ఓ వ్యక్తి అకేషియా మొక్కలు అక్రమంగా నరికిస్తున్నారు. ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన మరి కొంతమంది గమనించిన తిరుగుబాటుకు దిగారు. ఇంతలో తహశీల్దార్ ఎం లక్ష్మి కు సమాచారం అందడంతో మొక్కలు నరికివేతను నిలిపి వేయించారు. అసలు విషయంలోకి వెళితే గత ఐదు, ఆరు నెలలు క్రితం లో కూడా ఇదే తరహాలో అధికార ప్రతినిధులు అండతో కొంతమంది ఇదే రెవెన్యూ పరిధి మరియు సరిహద్దు రెవెన్యూ పరిధిలో సుమారు కోటి విలువైన అకేషియా మొక్కలు అక్రమంగా నరికి దొడ్డి దారిన తరలించి కి వెళ్లారు. అప్పట్లో స్థానిక సర్పంచ్ తో సహా ప్రజలు వ్యతిరేకించడంతో కొన్ని నెలలు ఆపేశారు. మళ్లీ ఇప్పుడు అక్రమ నరికివేత మొదలుపెట్టడం తో స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. స్థానిక విఆర్ఓ మరియు పంచాయతీ కార్యదర్శి ఈ విషయంపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ అధికారులపై స్థానికులు అనుమానం పడుతున్నారు. అక్రమం నరికివేత తహశీల్దార్ నిలిపివేయడంతో ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని వేచి చూడాలి.






## పాలకొండ ఇంచార్జ్ సబ్ కలెక్టర్‌గా దిలీప్ చక్రవర్తి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ రెవిన్యూ సబ్ డివిజన్ఇంచార్జ్ సబ్ కలెక్టర్‌గా దిలీప్ చక్రవర్తి శనివారం భాధ్యతలు స్వీకరించారు.ఇక్కడి సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాద్ ఈనెల20వ తేదివరకు సెలవులో ఉండనున్నారు. ఈకారణంగా, దిలీప్ చక్రవర్తి పాలకొండ సబ్ కలెక్టర్ భాధ్యతలతోపాటు, సీతంపేట ఐ.టి.డి.ఎ..ఇంచార్జ్ పి.ఓ.గా కూడా అదనపు భాధ్యతలు నిర్వహించనున్నారు. దిలీప్ చక్రవర్తి ప్రస్తుతం జిల్లాలోని, ఎల్విన్ పేట గిరిజన సంక్షేమశాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్థానిక తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా సబ్ కలెక్టర్‌ను కలిశారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్సై హేమలత



**సీతానగరం, జనవరి 10 మేజర్ న్యూస్ :** మండలంలోని పెదభోగిల పంచాయతీ పరిధి సుంకర వీధిలో యవర్ణశంకరరావు, రాంబార్కి వెంకటరమణల స్మారకార్థం ఏర్పాటుచేసిన వాలీబాల్ పోటీలను ఎస్ఐ ఎం.హేమలత, జిల్లాఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు విశ్వేశ్వరరావుతో కలిసిప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఐ హేమలత మాట్లాడుతూ యువత క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. సంక్రాంతి పండుగ సమయంలో క్రీడాపోటీలను నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు. యువత డ్రగ్స్ కు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని తెలిపారు. వాలీబాల్ క్రీడ ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పండగవేల గ్రామాల్లో యువత పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో పోటీలు నిర్వహించి, విజేతలైనవారికి ప్రథమబహుమతి క్రింద 5వేలరూపాయలు, ద్వితీయ బహుమతి క్రింద మూడువేల రూపాయల నగదుబహుమతి అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మమ్ముల విశ్వేశ్వరరావు, సుంకర వీధి పెద్దలు అలజింగి సింహాచలం, పతివాడ శ్రీనివాసరావు సుంకరి అప్పారావు, పిన్నింటి పైడిపునాయుడు, మరిసి వెంకన్న, పిన్నింటి రామారావు,యవర్ణ రమేష్,అలజింగి శంకరరావు, శ్రీకాంత్ తదితర యువకులు పాల్గొన్నారు.



### సంక్రాంతి సందర్భంగా
## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడి
- కోడిపందాలు, జూదం నిర్వహించడం చట్ట విరుద్ధం
- గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**గరుగుబిల్లి, జనవరి 10, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు, జూదము నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కోడి పందాలు నిర్వహణ, జూదం చట్ట రీత్యా నేరమని ఈ మేరకు ముల్లంగి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపడతామని ఎస్ఐ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎక్కడై నా కోడిపందాలు జూదం నిర్వహిస్తు న్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వెల్లడించారు. కోడిపందాలు నిర్వహించడం, ప్రోత్సహించడం, పాల్గొనడం చట్ట విరుద్ధమని దీనిపై ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ యాక్ట్ జంతు హింస నివారణ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతులతో ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ కోరారు.

### యువత క్రీడా స్ఫూర్తితో
## ముందుకు సాగాలి





**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు మైదానంలో క్రీడాస్ఫూర్తి ఉప్పొంగింది. మండల రెవెన్యూ అధికారి రాధాకృష్ణ మూర్తి మైదానాన్ని సందర్శించి, పీసీఎల్ జట్టుతో కలిసి కాసేపు ఆటలో పాల్గొని ఆటగాళ్లతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా యువ క్రీడాకారులకు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, జట్టు ఐక్యతపై విలువైన సూచనలు అందించారు. పాలకొండ ప్రాంతంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహక బృందాన్ని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. యువతను క్రీడల వైపు ఆకర్షిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఇటీవల జరిగిన మ్యాచ్‌లలో విజయం సాధించిన మార్నింగ్ మ్యాచ్ ఎస్ఎస్ఆర్ అకాడమీ మరియు మధ్యానం మ్యాచ్ పాతపట్నం జట్టు నీ అభినందించి, వారి కృషి మరింత మంది యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ బంకి రాజా, సీమల హేమచంద్, డా. తుమ్మకుంట గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పిసిఎల్ నిర్వాహక బృందం సభ్యులు కూడా హాజరై ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

## చినబోగిలిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

- పరిసరాలు పరిశుభ్రతకు చర్యలు చేపట్టిన సర్పంచ్ కురమాన రాధా శ్రీనివాస్

**సీతానగరం జనవరి 10 , మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చినబోగిలి గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు గడిచిన నాలుగు రోజులుగా చేపట్టారు.అదే విధంగా పరిసరాలు పరి శుభ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టా రు.ప్రస్తుత సంక్రాంతి సందర్భంగా లో గ్రామ పంచా యతీలో ఎటువంటి వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఇప్పటికే గ్రామంలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరచడం జరిగింది.గ్రామ పంచాయ తీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ,ఫినాయిలు వేయించడం గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే పలు చోట్ల ఉన్న పిచ్చిమొక్కలను రోడ్డు పక్కన ఉన్న చెత్త చెదారం తొలగించడం జరిగింది .గ్రామ పంచా యతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య





మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్టు తెలుస్తుంది..గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో ఎక్కడ చెత్త లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగింది.రక్షిత మంచినీటి పథకాలు మరియు మంచినీటి బోరు బావులు సమీపం లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరిగిందన్నారు.దోమల నివారణకు కాలువల్లో ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి కూడా పర్యవేక్షించడం జరుగుతుంది.

## ఆదివాసీ సంస్కృతి-సంప్రదాయ యువ సమ్మేళనం



**పార్వతీపురం, జనవరి 10, మేజర్ న్యూస్ :** గుమ్మలక్ష్మీపురం మండలం కుక్కిడి జంక్షన్ వద్ద గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శనివారం – 'ఆదివాసీ సంస్కృతి – సంప్రదాయ యువ సమ్మేళనం' ప్రారంభించారు. దీనిలో భాగంగా పలు గిరిజన సంప్రదాయ పోటీలను నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాల నుంచి యువత పెద్ద ఎత్తున ఈ పోటీలలో పాల్గొన్నారు. గిరిజన ఆచార సంప్రదాయాలను నేటి యువతకు తెలియపరచాలని, అలాగే చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉండేందుకు ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నామన్నారు.

# చలి గాలులతో జర జాగ్రత్త : వైద్యాధికారి డా.గోపాలకృష్ణ



**కొత్తవలస జనవరి 9 (మేజర్ న్యూస్) :** మండలంలో గల ప్రజలకి శీతాకాలం లో వాతావరణం లో చలికాలంలో ప్రజలు జర జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటనలు లో పేర్కొంటూ వాతావరణంలో మార్పు, శీతల గాలుల వలన జలుబు, దగ్గు, గొంతు నొప్పి, గొంతు బొంగురు పోవడం ఆస్తమా , చర్మం పొడిబారటం, కాళ్ళు పగుళ్లు, పెదవులు పగుళ్లు వంటి లక్షణాలు కనబడతాయని తెలిపారు. మంచులో, చల్లని గాలిలో తిరగవొద్దని, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, జంక్ ఫుడ్స్, మాంసాహారాలు, వేపుళ్ళు వంటి ఆహారపదార్థాలు తినరాదని, ఆకుకూరలు, ఆల్ గ్రీన్ లీఫీ వెజిటబుల్స్, ముఖ్యంగా నారింజ, నిమ్మ, ఉసిరి, వంటి విటమిన్ సి సంబంధించిన పండ్లు తినాలని తెలిపారు. శీతాకాలం లో వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని, వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని తెలిపారు. చిన్నపిల్లల్లో న్యుమోనియా, పెద్దవారిలో సోరియాసిస్ వంటి లక్షణాలు కనబడతాయని, వెజిలిన్, కొబ్బరి నూనె వంటివి అప్లయ్ చేయాలని తెలిపారు. యాంటీబయాటిక్స్ ఎక్కువగా వాడరాదని, సంబంధిత చిన్నపిల్లలు, డాక్టర్ నీ, చర్మ సంబంధిత వ్యాధి నిపుణులు నీ సంప్రదించాలని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ సత్యారావు దత్తి గ్రామం లో శీతాకాలం లో వచ్చే వ్యాధులు, లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఆశ వర్కర్ స్వప్న, అంగన్వాడీ వర్కర్ ధన లక్ష్మీ పాల్గొన్నారు.

# కాన్సర్ బాధితునికి రోటరీ ఆర్థిక సహకారం : జెసి రాజు

**బొబ్బిలి, జనవరి 10: మేజర్ న్యూస్ :** నమ్మకమైన మానవీయ సమాజ సేవలకు గుర్తింపు పొందిన బొబ్బిలి రోటరీ క్లబ్ ,సభ్యులు మరోసారి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. మన్యం జిల్లా గుమ్మలక్ష్మి పురం నకు చెందిన మన్మధరావు, లక్ష్మీ దంపతుల కుమారుడు ఉపేంద్ర (24 సం)కు ఒక సంవత్సర కాలం నుండి బ్లడ్ కాన్సర్ తో బాధపడుతు విశాఖ పట్నంలో చికిత్స తీసుకుంటున్నాడు. 6నెలల పాటు విశాఖపట్నం లోనే ఉండి చికిత్స తీసుకునే ఇటీవలే గుమ్మలక్ష్మీపురం ఇంటికి వచ్చారు. పేదవారైన ఉపేంద్ర తల్లితండ్రులు ఎలాగైనా కుమారుని బ్రతికించుకోవాలన్న ఆశతో ఆర్థిక స్తోమత లేకయినా అప్పుచేసి కుమారునికి చికిత్సను అందిస్తున్నారు. ఫిబ్రవరి నెలలో చికిత్స కొరకు హాస్పిటల్ కు తీసుకొని వెళ్లాల్సి ఉండటంతో ఏమి చేయాలో తెలియని స్థితిలో వారు బొబ్బిలి రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజును సంప్రదించగా ఆయన ఈ విషయాన్ని విజయ వాడలో ఉంటున్న రోటరీ పూర్వ గవర్నర్ సుబ్బారావు కు తెలియచేసారు.

ఆయన కాలిఫోర్నియాలో ఉంటున్న గ్లోబల్ పార్టనర్ రొటేరియన్ బొప్పా వెంకటాద్రికి యువకుడు ఉపేంద్ర కాన్సర్ బారిన పడటాన్ని,కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన బొప్పా బొబ్బిలి రోటరీ క్లబ్ కి 20 వేల రూపాయలను పంపించి ఉపేంద్రకు అందచేయమని కోరారు. దానికి అదనంగా రోటరీ జిల్లా చైర్మన్ ,కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు మరో 10 వేల రూపాయలు కలిపి మొత్తం 30 వేల రూపాయలను శనివారం స్థానిక రోటరీ కార్యాలయంలో ఉపేంద్ర తల్లి లక్ష్మికి అందించి ఉదారతను చాటుకున్నారు. రానున్న రోజుల్లో ఉపేంద్ర చికిత్సకు సహకారం అందిస్తామని ,ధైర్యంగా ఉండాలని జె సి రాజు తెలియచేసారు. వీరితో పాటు బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, పూర్వ అధ్యక్షులు, ఎన్ ఆర్ఐసి ఈఓ శ్రీనివాసన్ సింద్రీ ఉన్నారు.




# ఆందోళన చెందొద్దు.. అండగా ఉంటాం : లోకం ఎమ్మెల్యే మాధవి



**భోగాపురం, జనవరి 11: మేజర్ న్యూస్ :** భోగాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉండే రైతుల భూములను ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన సంస్థలకు కేటాయించొద్దని భోగాపురం మేజర్ పంచాయతీకి చెందిన నాయకులు, రైతులు కలిసి ఎమ్మెల్యే లోకం నాగమధవి, ఆమె భర్త లోకం ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. తూర్పు, పడమర ఖండాల్లో సాగులో ఉన్న పల్లం భూములను ఐటి పార్క్ నిమిత్తం ప్రైవేట్ సంస్థలకు కేటాయిస్తున్నామంటూ ఇటీవల ఆయా భూములను పరిశీలించిన ప్రభుత్వ అధికారుల తీరును ఎమ్మెల్యే ముందు విన్నవించారు. ఇప్పటికే విమానాశ్రయానికి కేటాయించిన భూములతో పాటు అదనంగా వందల ఎకరాలను ప్రభుత్వం తీసుకునేందుకు ఆయా ప్రాంతాల్లో రంగం సిద్ధం చేసిందన్నారు.

ప్రస్తుతం భోగాపురం రెవిన్యూ పరిధిలో ఉన్న భూములను కూడా వదిలేలా లేదని ఇదే జరిగితే రైతాంగం పూర్తిగా సర్వనాశనం అవ్వడంటూ ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న ఈ భూములే తమకు జీవనాధారమని, ప్రభుత్వం వీటిని సేకరిస్తే తాము రోడ్డున పడతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ విషయంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని రైతులకు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, తాను ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, పల్లంట్ల జగదీష్, బొల్లు త్రినాథ్, వరుపుల గిరి, పడాల శ్రీనివాసరావు, పల్ల రాంబాబు, మాతా నవీన్, వరుపుల సుధాకర్, అడపా ప్రసాద్, దిలీప్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చింతలపాలెంలో నరసింహస్వామి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**కొత్తవలస, జనవరి 9 (మేజర్ న్యూస్) :** మండలంలోని చింతలపాలెం గ్రామంలో పునర్ నిర్మించిన నరసింహ స్వామి ఆలయాన్ని గ్రామ సర్పంచ్ మాకిన సీతారామ పాత్రుడు మరియు గ్రామ పెద్దల సమక్షంలో శృంగవరపు కోట శాసన సభ్యులు కోళ్ల లలిత కుమారి చేతుల మీదుగా శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఆలయ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మాకిన సీతారామ పాత్రుడు నవీన్ పంచాయతీ నిధులనుండి ఏడు లక్షల రూపాయలు. తన సొంత నిధుల నుండి రెండు లక్షల రూపాయలు కేటాయించడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి భావంతో కూడిన ఇటువంటి సాంప్రదాయ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలపరుస్తాయి అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారం ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కోళ్ళ అప్పల రాంప్రసాద్. ఏఎంసీ చైర్మన్ చక్కాకుల ముల్లు నాయుడు. పిఏసిఎస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల శ్రీను, గ్రామ ఉపసర్పంచ్ జి.మజ్జి కనకేశ్వరరావు. మాజీ సర్పంచ్ పల్లా రామయ్య, గొంప దుర్గ ఉమేష్ నాయకులు బొబ్బిలి అప్పారావు మాస్టారు కనకాల శివ లంక శ్రీను, బంగారు రమేష్, చీపురుపల్లి సాగర కళ్యాణ్ ముమ్మన సూరిబాబు జనసేన పార్టీ నాయకులు గోరపల్లి రవికుమార్, బోని రామ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్యలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**నెల్లిమర్ల, జనవరి 10, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్లో శనివారం సంక్రాంతి సంబరాలు అంబ రాన్ని అంటాయి. కార్యక్రమానికి నగరపంచాయతీ టిడిపి సీనియర్ నాయకులు లెంక అప్పలనాయుడు, యువజన విభాగం నాయకులు బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి ముఖ్య అతిథితులుగా హాజరయ్యారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. విద్యార్థులు కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థుల హరిదాసు వ్యాసధారణ అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా వస్త్రధారణ చేశారు. విద్యార్థులు వేసి రంగవల్లికలు ఆకర్షించాయి. అనంతపురం పాఠశాల ఆవరణలో భోగిమంట వేశారు. పిండి వంటలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వసాది సూరిబాబు, హెచ్ఎం వి.అమృత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు

**– పాల్గొన్న పిఓ విజయలక్ష్మి**



**బొబ్బిలి, జనవరి 10 (మేజర్ న్యూస్) :** పట్టణం లోని స్వామివారి విధి అంగన్వాడీ సెంటర్లో శనివారం సంక్రాతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్ రమాలక్ష్మి, వరలక్ష్మి ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ మరిపి తిరుపతి రావు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఆంజనేయ విగ్రహం ధ్వంశం చేయడం అన్యాయం

**– ధ్వంశం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**– విహెచ్‌పీ నాయకులు డిమాండ్**




**రామభద్రపురం, జనవరి 10 (మేజర్.న్యూస్) :** మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో ఇటీవల ఆంజనేయ విగ్రహాన్ని ధ్వంశం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వ హింధూ పరిషత్ నాయకులు వి. నాగరాజా శర్మ, ఎస్.ఎన్. నాగబాబులు డిమాండ్ చేశారు. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం ఎస్ఐ వెలమల ప్రసాదరావుకు దీనిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు తీవ్రంగా గాయపరిచిన సత్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై హింధూ సమాజం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అలాగే తొలగించిన ఆంజనేయ విగ్రహం చోట అటువంటి విగ్రహాన్నే మరలా పునరుద్ధరించాలన్నారు. ఈ సంఘటనను విడియో తీసిన సింహాచలంను కొంతమంది బెదిరిస్తున్నారని, వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. అప్పటికీ న్యాయం జరగకపోతే విహెచ్పీ, భజరంగ్ దళ్, హింధూసంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన జరుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీ నాయ ఎకులు అప్పికొండ సన్యాసిరావు, తాడుతూరి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముగింపునకు చేరుకున్న జనసేన క్రీడా పోటీలు

### 12న క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం





**పూసపాటిరేగ, జనవరి 10, మేజర్ న్యూస్ :** జనసేన అధిష్టానం ఆదేశాల మేరకు పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సూచన మేరకు కంది వలస సమీపంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు తుద దశకు చేరుకు న్నాయి. జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు సారధ్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలతో పాటు వాలీబాల్ పోటీలు కూడా హెూరాహెూరీగా సాగుతున్నాయి. ఇప్పటికే క్రికెట్ పోటీలకు 80కి పైగా జట్లు నియోజకవర్గం నలు మూలం నుంచి పోటీల్లో పాల్గొని ఫైనల్ విజేతలుగా నిలిచేందుకు జట్టు బృందాలు అహర్నిశల శ్రమిస్తుండగా, వాలీబాల్ పోటీల్లో కూడా ఫైనల్లో విన్నర్స్ గా నిలిచేందుకు పోటా పోటీగా తలపడుతున్నాయి. ఇప్పటికే క్రికెట్ ఫైనల్ విజేతలకు, అదేవిధంగా వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి విన్నర్స్ కు రూ.30 వేలు, రండర్స్‌కు రూ.20 వేలు పారితోషిక బహుమతులను అందించ నున్నట్లు క్రీడల నిర్వాహకుడు, జనసేన నాయకుడైన కోట్ల రఘు స్పష్టం చేశారు. బహుమతుల ప్రధానోత్సవాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదుగా ప్రధానం చేయనున్నట్లు రఘు స్పష్టం చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



**– ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు**

**చీపురుపల్లి జనవరి10 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుని, వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పింఛన్ల మంజూరులో సాంకేతిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు, రైతులకు సంబంధిం చిన సాగునీటి ఇబ్బందులు, వ్యక్తిగత సహాయం, ఆరోగ్య శ్రీ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం వహించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేసేలా కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి వినతిని పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు





**విజయనగరం కార్పొరేషన్ జనవరి 10: మేజర్ న్యూస్ :** నగరంలో మహారాణి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పల్లెటూరి వాతావరణంలో సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్ గోవిందరావు, రిటైర్డ్ ఎల్ డిఎం ఆరిశెట్టి శ్రీనివాసరావు, పాఠశాల కరస్పాండెంట్ జిబి రాజు, భారతీయ విద్యా కేంద్రం సమితి ప్రముఖ నారాయణరావు, పాఠశాల ప్రధానాచార్యులు విమల తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వోబి ప్రారంభించిన ఎమ్మెల్యే కిమిడి, ఎంపీ కలిశెట్టి





**చీపురుపల్లి జనవరి10 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి ప్రజల దశాబ్దాల నిరీక్షణకు నేటితో తెరపడింది. నూతనంగా నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) ని స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులు శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడులు స్థానిక టీడీపీ కార్యాలయం నుండి సామాన్య ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి వంతెన వద్దకు చేరుకుని జెండా ఊపి బ్రిడ్జిని ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి తీరుతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం, సంక్షేమం అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల కలయిక అని పేర్కొన్నారు.

ఈ వంతెన నిర్మాణంతో నియోజకవర్గ ప్రజల రవాణా కష్టాలు తీరాయని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, కె త్రిమూర్తులరాజు, రౌతు కామునాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన నాయకులు వి.శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఇప్పిలి నీలకంఠం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వం-కిమిడి కళావెంకటరావు



**చీపురుపల్లి జనవరి10 మేజర్ న్యూస్ :** గత ఏడేళ్లుగా ప్రజలను వేధిస్తున్న చీపురుపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) సమస్యకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే పరిష్కారం చూపిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. శనివారం చీపురుపల్లి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు, ఇతర కూటమి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ బ్రిడ్జి పనులు ముసలెద్దు పేడ వేసినట్లు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని విమర్శించారు. ప్రజల అవసరాల కంటే స్వలాభం, కమీషన్ల కోసమే వైసీపీ నేతలు ప్రాధాన్యత ఇచ్చారని, అందుకే ఈ ప్రాజెక్టు ఏడేళ్ల పాటు నానిందని ఆరోపించారు. బ్రిడ్జి లేక రాజాం, విజయనగరం వెళ్లే ప్రజలు, కాలేజీ విద్యార్థులు, అత్యవసర వైద్యం కోసం విశాఖ వెళ్లే రోగులు అదనపు ఖర్చుతో పాటు సమయం వృధా చేసుకుంటూ పడిన ఇబ్బందులు వైసీపీ నేతలకు పట్టలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి మార్కుతో ?యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, మంత్రి లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో కేవలం 18 నెలల్లోనే ఈ బ్రిడ్జిని పూర్తి చేసి సంక్రాంతి కానుకగా ప్రజలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో రిక్షా కాలనీ, అగ్రహారం వాసుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని, ఎవరికీ నష్టం కలగకుండా సిమెంట్ రోడ్లు నిర్మించామని, వ్యాపారుల విన్నపం మేరకు బ్రిడ్జి ఎత్తు, స్తంభాల మధ్య ఖాళీల విషయంలో తగిన మార్పులు చేశామని వివరించారు. చీపురుపల్లి ఒక ముఖ్యమైన వ్యాపార కేంద్రమని, ఈ బ్రిడ్జి ప్రారంభంతో ఒడిస్సా సరిహద్దు నుంచి విశాఖ వరకు రవాణా సులభతరమై స్థానిక వ్యాపారాలు మళ్లీ పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మాట ఇస్తే అభివృద్ధి చేసి చూపే రకం అని పేర్కొంటూ, ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసిన రైల్వే అధికారులకు, సహకరించిన స్థానిక ప్రజలకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు కళా వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆధ్యాత్మికత చిన్న వయసు నుండే అలవాటు చేసుకోవాలి

**– ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామ్మోహనరావు మాస్టారు – ఆధ్యాత్మిక ప్రసంగం చేసిన రామ్మోహనరావు మాస్టారు**





**గరుగుబిల్లి, జనవరి 10, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మికత అనేది చిన్న వయసు నుండే అలవాటు చేసుకోవాలని... సంపదలు ఎన్ని ఉన్నా, పదవులు ఎన్ని వరించినా అవి మనిషి మానసిక అశాంతిని తొలగించలేవని...అదే విధంగా మనోవ్యాధిని పోగొట్టలేవని, ఆత్మజ్ఞానం ఒక్కటే దీనికి పరమావధి అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు భక్తులకు ఉద్బోధించారు.మజ్జి రామకృష్ణ మాస్టారు స్వగృహంలో శనివారం గీతా పారాయణం మరియు సత్సంగ ప్రవచన కార్యక్రమం జరిగింది. ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సత్సంగ ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.

ఈ సందర్భంగా రామ్మోహనరావు మాస్టారు భక్తులను ఉద్దేశించి ప్రవచిస్తూ ప్రాపంచిక సౌఖ్యాలు, పదవులు, భోగాలు సంపాదించడం కోసం అతిగా తాపత్రయ పడకూడదని వాటికోసం వెంపర్లాడటం అవివేకమని భక్తులకు తెలియజేశారు.దైవమును ఆశ్రయిం చాలని అలాగే భక్తి భావం పెంపొం దించుకోవాలని, అయితే ఆభక్తి మొక్కుబడి కాకూడదని బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు తెలిపారు.దైవచింతన మహత్తరమైనదని అంతర్యామిని స్మరించడం, పూజించడం, ఉత్స వాలు చేయడం... అన్ని ఆధ్యాత్మిక సంబంధిత అద్భుతాలే అని భక్తులకు వివరిం చారు. అలాగని మన ఆధ్యాత్మిక చింతన అక్కడి వరకే పరిమితం కాకూడ దని, త్రికరణ శుద్ధిగా భగవంతుడి అభీష్టానికి అనుగుణంగా నడుచుకోవాలని తెలియజేశారు.ఉన్నతమైన జీవితాన్ని గడపడం పూజ పురస్కారాల ఉద్దేశం అని ధార్మిక చింతన లేకుండా పూజలు చేయడం వ్యర్ధమని దీనికి హృదయ సంస్కా రం ఉండాలని కంచుమోజు రామ్మో హనరావు మాస్టారు భక్తులకు ప్రవచించారు.సత్సంగం కార్యక్రమం అనంతరం మజ్జి రామకృష్ణ మాస్టారు తదితరుల ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారును ఘనంగా సన్మానించా రు.ఈసందర్భంగా రామ్మోహనరావు మాస్టారును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో భాగవతోత్తములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథలయ సంస్థ చైర్మన్ “డొంకాడ”కు అధికారిక ఉత్తర్వులు అందజేత

ఉమ్మడి జిల్లాల గ్రంథలయ సంస్థ చైర్మన్ గా డొంకాడ రామకృష్ణ
అధికారిక ఉత్తర్వులు అందజేసిన గ్రంథలయ అధికారి మధు
సంక్రాంతి అనంతరం ప్రమాణ స్వీకారం చేయనున్న డొంకాడ రామకృష్ణ





**గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా తెలుగు దేశం పార్టీ అధిష్టానం డొంకాడ రామకృష్ణను నియమించిన నేపథ్యం లో జిల్లా గ్రంథలయ సంస్థ కార్యదర్శి తరపున గరుగుబిల్లి శాఖ గ్రంథల యం నిర్వాహకులు నల్ల మధుసూద నరావు శనివారం డొంకాడ రామకృష్ణ కు అధికారిక ఉత్తర్వులను అందజే శారు.ఈమేరకు జియ్యమ్మవలస మండలం కుదమ గ్రామంలో గ్రంథ లయ సంస్థ చైర్మన్ నియామకపు ఉత్తర్వులను డొంకాడ రామకృష్ణకు అందజేశారు.అదే విధంగా జిల్లా గ్రంథలయ సంస్థకు సంబంధించి అధికారిక కార్యకలాపాలను నిర్వ హించేందుకు డొంకాడ రామకృష్ణచే శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు రిజిస్టర్ లో సంతకం చేయించారు.ప్రస్తుతం డొంకాడ రామకృష్ణ జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షులుగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ సంక్రాంతి పండుగ అనంతరం ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో డొంకాడ రామకృష్ణ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమా నులతో భారీగా తరలి వెళ్లి ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ప్రస్తుతం జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షులుగా అధికారికంగా బాధ్యతలు చేపట్టిన డొంకాడ రామకృష్ణ కురుపాం నియో జకవర్గంతో పాటు జియ్యమ్మవలస మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేశారు.సుదీర్ఘ రాజకీయ అనుభవశీ కలిగిన..అదే విధంగా డొంకాడ రామ కృష్ణ పార్టీకి అంది స్తున్న సేవలను గుర్తించిన తెలుగు దేశం పార్టీ అధిష్టానం జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ జియ్యమ్మవలస మండ లంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేయ డంతో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో తనదైన ప్రతిభ కనబరచడంతో డొంకాడ రామకృష్ణకు జిల్లా గ్రంథ లయ సంస్థ చైర్మన్ పదవి వరించిం ది. తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న కార్యక్రమాలతో పాటు పార్టీని ముందుకు నడిపించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న నేపథ్యం లో పార్టీ అధిష్టానం గుర్తించి అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డొంకాడ రామకృష్ణకు జిల్లా ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథల సంస్థ చైర్మన్ పదవిని ఇవ్వా లని అధిష్టానం భావించి పదవిని కట్టబెట్టడంతో డొంకాడ రామకృష్ణపై మరింత బాధ్యత పెరిగింది.సంక్రాంతి పండుగ అనంతరం కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లతో పెద్ద ఎత్తున కలసివెళ్లి ప్రమాణ స్వీకార కార్యక్రమమును చేయడం జరుగుతుందని ఈసందర్భంగా డొంకాడ రామకృష్ణ తెలిపారు.

## వేడుకగా శ్రీతిరుమల సాయిలో సంక్రాంతి సంబరాలు

- అకడమిక్ కోఆర్డి నేటర్ రౌతు వెంకటరమణ, రౌతు సరళకుమారిలు – భోగి మంటలు వేసి సంబరాలు ప్రారంభం...రౌతు వెంకటరమణ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు కీర్తనలు – సంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు







**గరుగుబిల్లి, జనవరి 9, మేజర్ న్యూస్ :** రంగవల్లికలు...విద్యార్థుల నృత్యాలు...గొబ్బెమ్మలు...భోగి మంటలు...హరిదాసు కీర్తనలు.. గంగిరెద్దుల ప్రదర్శనలు ఇలా సంప్రదాయ వేషధారణలతో శ్రీ తిరుమల సాయి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సందడి నెలకొంది.సంక్రాంతి సంబరాల్లో భాగంగా తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముంద స్తు సంక్రాంతి సంబరాలను జియ్య మ్మవలస మండలం పెదమేరంగి జంక్షన్ లోని శ్రీతిరుమల సాయి హైస్కూల్ హైస్కూల్లో శనివారం వేడుకగా నిర్వహించారు. ఈమేరకు శ్రీతిరుమల సాయి హైస్కూల్ ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగముగా భోగి మంటలను వేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగ అంటే ఏంటో విద్యార్థులకు తెలియ జేసే విధంగా హరిదాసు కీర్తనలు, గిరిజన సంప్రదాయ థింసా నృత్యం, విద్యార్థుల నృత్యరూప కాలు, హిడాంబి రాక్షసుడు నృత్య రూపకాలు,గంగిరెద్దుల విన్యాసము, తదితర కార్యక్రమాలను శ్రీతిరుమల సాయి హైస్కూల్ అకడమిక్ కోఆర్డి నేటర్ రౌతు వెంకటరమణ, కరస్పాం డెంట్ రౌతు సరళకుమారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు సందర్భంగా భోగిమంటలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందంగా గడిపారు.ముందస్తు సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ధనుకొండ గౌరునాయుడు మాట్లాడుతూ శ్రీ తిరుమల సాయి హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.సంస్కృతి సాంప్రదాయా లు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం పట్ల శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి, అకడమిక్ కోఆర్డినేటర్ రౌతు వెంకటరమణలను మండల విద్యాశాఖ అధికారి ధను కొండ గౌరునాయుడు అభినందిం చారు.శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ తిరుమల సాయి హైస్కూల్లో సంక్రాం తి సంబరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వ హించి చక్కగా వేసిన ముగ్గులను ఎంపిక చేసి బహుమతులను అంద జేయడం జరిగిందన్నారు.శ్రీతిరు మల సాయి హైస్కూల్ అకడమిక్ కోఆర్డినేటర్ రౌతు వెంకటరమణ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదా యాల కలయికే సంక్రాంతి పండుగ అని పేర్కొన్నారు.భావితరాల వారికి మన సంప్రదాయాలు కట్టుబాట్లు పండుగలు గుర్తుండేలా ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించ డం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీతిరుమల సాయి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సతివాడ శంకర్రావు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువసేన సేవా సంస్థ ఆధ్వర్యంలో వీధి పేర్లు బోర్డులు ఏర్పాటు

- వీధుల వారీగా బోర్డులు ఏర్పాటు అభినందనీయం – యువసేన సేవా సభ్యులను అభినందించిన గ్రామస్తులు



**గరుగుబిల్లి, జనవరి 10, మేజర్ న్యూస్ :** ”సేవయే మార్గము–అభివృద్ధియే లక్ష్యం” నినాదంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యువసేన సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక మరియు సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని ఆయావీధులలో వీధుల పేర్లుకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేసేందుకు యువసేన సేవా సంస్థ యువసేన సేవా సంస్థ ముందుకు వచ్చింది.ఈమేరకు శనివారం యువసేన సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశమును ఏర్పాటు చేసి వీధి పేరు బోర్డులు ప్రారంభోత్సవ కార్యక్రమమును ఏర్పాటు చేశారు.

గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ ప్రారంభం నుండి గరుగుబిల్లి ప్రధాన వీధితో పాటు, హిక్కింవలస గ్రామం వరకు దాదాపు 17 చోట్ల వీధి పేర్లు తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. వీధి పేరు బోర్డులను ఏర్పాటు చేయడం వల్ల వీధులను గుర్తించేందుకు సులభతరం అవుతుంది. గ్రామాభివృద్ధికి యువసేన సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గ్రామపంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, కలిశెట్టి శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాసరావు,నల్ల తిరుపతి నాయుడు, మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ తదితరులు తెలిపారు.యువసేన సేవా సంస్థ ఆధ్వర్యంలో బృహత్తర కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## లచ్చంపేట గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**లక్కవరపుకోట జనవరి 10 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండలం,లోని లచ్చంపేట గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకీ వెళ్లి స్వామి వారిని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు దర్శించు కున్నారు ఈ సందర్భంగా శ్రీ స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది పవిత్ర దర్శనం చేసుకుని, ఆరాధన చేసిన శాసనసభ్యులు, వివిధ సామాజిక, అభివృద్ధి విషయాలపై స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా, మండలం మరియు గ్రామాభివృద్ధి కోసం తమ కృషిని కొనసాగిస్తామని వారి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ దర్శన సందర్భంగా దేవాలయ నిర్వహణాధికారులు, స్థానిక నేతృత్వం శాసనసభ్యులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు, స్థానిక ప్రజల శుభాకాంక్షలు, సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, ఎంపీటీసీ సతీష్, చెల్లం నాయుడు, నర్సింమూర్తి, నాయుడు,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా రవికుమార్ పుట్టినరోజు వేడుకలు

**మెలియాపుట్టి, జనవరి 10, మేజర్‌న్యూస్:** జనసేన నాయకులు, అర్బన్ డెవలప్మెంట్ సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ పుట్టినరోజు వేడుకలు మెలియాపుట్టి మండలంలోని జలక లింగపురం గ్రామంలో జనసేన నాయకులు శనివారం ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జేమ్స్ హాస్పిటల్ లో వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం తో పాటు బ్లడ్ బ్యాంక్ క్యాంపు నిర్వహించారు. బాలరాజు మాట్లాడుతూ.... సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ ఆలోచనలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు తగినట్టుగా ఉంటారన్నారు. రవికుమార్ మధ్య తరగతి కుటుంబం, మారుమూల ప్రాంతంలో జన్మించి తన కష్టార్జితంతో అంచెలంచెలుగా ఎదుగుతూ ఎక్కడ ఉన్నా సామాజిక బాధ్యత మర్చిపోకుండా గ్రామ బాధ్యత మర్చిపోకుండా సొసైటీ బాధ్యత మర్చిపోకుండా ఎంత ఏదిగిన ఒదిగి ఉండే తత్వమన్నారు. పాతపట్నం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి కొరికాన భవాని సలహాలు, సూచనలతో కొరికాన ఫౌండేషన్ పేరుతో పేద ప్రజలుకు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తూ ఉచితంగా కుట్టు మిషన్ ఇలా చెప్పుకుంటూ ఎన్నో సామజిక సేవలు చేసిన కొరికాన ఫౌండేషన్ పేరుతో చేపట్టారన్నారు. ఈ



కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వసుంధర గ్రామ సర్పంచ్ సలాన అప్పలనాయుడు, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, సవర రామమూర్తి,లక్ష్మిపురం కిరణ్ కుమార్, ఊర్లన వసంత్ కుమార్,బిజెపి నాయకులు సలాన రాఘవరావు, నక్క వెంకటరావు, రాణా జనార్దణరావు, పత్రి మణికంఠ,కొల్లి వాసు, సవాలాపురం చంటి, నల్లకాంతం చిన్నికృష్ణ,దొర విజయ్ కుమార్,పిట్ట హరికృష్ణ,పిట్ట చంద్రశేఖర్, మధుసుధనరావు, మణిక శ్రీను,కొంచాడ శంకరరావు, రవ్వల దుర్యోధన, గొర్ల శ్రీను, కొత్తపల్లి యుగంధర్, రట్టి పాల్గుణ రావు, రవ్వల రామకృష్ణ, వంజంగి రమేష్,గేదెల తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐతం లో సందడిగా సంక్రాంతి సంబరాలు



**టెక్కలి, జనవరి 10, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం సందడిగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కళాశాల ప్రాంగణం పండుగ కళను సంతరించుకుంది. బోగి మంటలు వేసి సంప్రదాయబద్ధంగా వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అబ్బాయిలు శీలకట్టు ధరించి, అమ్మాయిలు రంగురంగుల శీరలు కట్టుకుని సంక్రాంతి సంప్రదాయాలను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో కళాశాలచైర్మన్ డా కె సోమేశ్వరరావుకార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు,కోశాధికారి టి నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు, డీన్ లు, హెచ్ ఒ డి లు, ఎస్టేట్ మేనేజర్ పిరియా రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార జపంతో మారు మ్రోగిన శివాలయాలు



**రావికమతం, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ శివాలయాలు శనివారం ఓంకార జపంతో మారు మ్రోగేయి. గుజరాత్ లో సోమనాథ్ ఆలయంపై అనాగరిక దాడి జరిగి 1000 సంవత్సరాలు పూర్తయింది. ఈ దుర్ఘటను గుర్తు చేసుకుంటూ బిజెపి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న ఆధ్వర్యంలో చీమలపాడు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రీస్తుపూర్వం 1026 సంవత్సరం జనవరి 8 9 10 తేదీ లలో గజిని మహమ్మద్ సోమనాథ్ ఆలయం పై దాడి చేశారని ఈ సందర్భంగా చిన్న గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం ఈ ఆలయాన్ని పునరుద్దించి 75 సంవత్సరాలు అయ్యిందన్నారు. హిందు దేవాలయంపై జరిగిన ఈ దాడి చరిత్రలో చెరిగిపోని మచ్చ అని తెలిపారు.

## బట్టల వ్యాపారులకు ఉచిత బస్సు దెబ్బ



**కొత్తూరు, జనవరి 10, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల ఉచిత బస్సు ప్రభావం బట్టలు వ్యాపారుల పై తీవ్ర ప్రభావం పడింది. మండల మరియు మున్సిపల్ కేంద్రాలలో వ్యాపారం చేస్తున్న బట్టలు షాపులలో వ్యాపారం లేక వెలవెల పోతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజానీకం చిన్న పెద్ద తేడా లేకుండా మండల కేంద్రాలకు వెళ్లి తమకు ఇష్టమైన బట్టలు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ఆపరిస్థితి కన్పించడం లేదు. వ్యాపారాలు లేక బట్టల షాపు యజమానులు గగ్గోలు పెడుతున్నారు. మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు మహిళలతో కిక్కిరిసి పోతున్నాయి. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ లో తమ స్వగ్రామానికి వెళ్లేందుకు బస్ ఎక్కాలంటే యుద్ధం చేయాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఆధార్ కార్డు చేతపట్టుకొని సంక్రాంతి బట్టలు కొనుగోలు చేసేందుకు గ్రామీణ ప్రాంత మహిళలు తమ పిల్లా పాపలతో తండోప తండాలుగా ఉచిత బస్సెక్కి జిల్లా కేంద్రాలలో గల షాపింగ్ మాల్స్ కు చేరుకొనడం వలన మండల కేంద్రాలాల్లో గా బట్టల షాపులు వ్యాపారాలు లేవని ఆందోళన చెందుతున్నారు. ఏ బస్సెక్కిన బట్టలు సంచుల తో మహిళలు దర్శనమిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు వలన ఈ ఏడాది తీవ్ర స్థాయిలో దెబ్బతగిలిందని బట్టల షాపు యజమానులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**– పూడిమడక పై అనకాపల్లి మొదట బ్యాటింగ్ చేసి124 పరుగులు చేశారు – అనకాపల్లికి చెందిన సిగిరెడ్డి సన్నీ 97 పరుగులు చేశాడు**



**అచ్చుతాపురం, జనవరి 10, మేజర్ న్యూస్:** మండలంలో చెమలపల్లి గ్రామములో గ్రామంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్ అనకాపల్లి పూడిమడక మధ్య జరిగింది ఈ మ్యాచ్లో అనకాపల్లి టీం మొదటి బ్యాటింగ్ చేసి124 పరుగులు చేశారు ఇందులో సిగిరెడ్డి సన్నీ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 97 ఈ బ్యాట్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను గుర్రాల శివ చేతుల మీదగా అందజేయడం జరిగింది.

## సోమనాథ్ స్వాబిమన్ పర్వ



**టెక్కలి, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలం రావివలస గ్రామంలో ఎండల మల్లికార్జున ఆలయంలో సోమనాథ్‌బిస్వాబిమన్ పర్వ కార్యక్రమం టెక్కలి మండలం అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఆధ్వర్యంలో ఓంకార మంత్రాన్ని, పూజారి ప్రత్యేక పూజలు,జపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొగలలు మన గుడులుపై దాడులు చేసి దోచుకున్నారు, దాడులు చేసి 1000 సంవత్సరాలు లు అవుతుంది. మే 11,1951 అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ చొరవతో మళ్ళీ మన ఆలయము పునః నిర్మాణం చేసుకొని ఈ 2026 సంవత్సరంతో 75 వసంతాలు పూర్తవుతుంది. ఇలాంటి సంఘటనలు జారకుండా మన జాగ్రుతగా ఉండాలని తెలియజేశారు.సోమనాథ్ ఆలయం యొక్క అఖండ వైభవాన్ని కాపాడ్డానికి టెక్కలి బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, స్టేట్ కౌన్సిలర్ నెంబర్ జన్నీ పరమేశ్వరరావు, జిల్లా మాజీ యువమోర్చా అధ్యక్షులు బూరీ నరేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ గుణ మీనా కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ భూపతి, జిల్లా కార్యదర్శి జన్నీ కుమారి, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను,ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిస బాబూరావు, నాగేంద్ర రాజు, ఆరి వెంకట్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ఉత్పత్తుల సేకరణపై అవగాహన సదస్సు



**కొత్తూరు, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి సమీపం మహాసింగి లో గల వెలుగు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జీవన వైవిద్యం అటవీ సేకరణ పై డైరక్టర్ బి సంజీవ రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ రైతు ఫలసాయం ఇచ్చే మొక్కలు, ఆదాయం లభించే మొక్కలు వాతావరణం లో మార్పు కలిగించే వి మానవుని నిత్యకృత్యంలో అవసరమైన వనమూలికల మెక్కలు పెంచాలని వీటి ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని అన్నారు. జంతువులు పక్షులు పెరిగి భూమిపై పై జీవ వైవిద్యం పెరగడం వలన ఆహారం కొరత లేకుండా ఆరోగ్యవంతమైన జీవనం సాగించ వచ్చునని సంజీవరావు అన్నారు. అడవులు పెంచిన తర్వాత వాటినుండి వచ్చే ఫల సాయం ప్రతి ఆదివాసీ కుటుంబ పొందవచ్చునని అన్నారు. రసాయినిక ఎరువులు , పురుగు మందులు వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు చేస్తూ చిరు దాన్యాలు పండించి ఆరోగ్యం , వాతావరణం ,జీవ వైవిద్యం రక్షించవచ్చునని అన్నారు. ఈ శిక్షణ కు నాలుగు గ్రామాల నుండి ముప్పై ఐదు మంది రైతులు హాజరయ్యారు. నాగరాజు, నాగేశ్వరరావు, కార్తీక్ పాల్గొన్నారు.

# పాటిపల్లిలో వీధిలైట్లు ఏర్పాటు

**– ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు**



**మునగపాక, జనవరి 10, మేజర్ న్యూస్:** మండలం లో పాటిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు సూచన మేరకు పాటిపల్లి శివాలయం నుండి ములపేట జంక్షన్ వరకు వీధి లైట్ల లైన్‌ను ఏపీడీసీఎల్ వారు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామాల వీధుల్లో పోయిన లైట్ల స్థానంలో కొత్త లైట్లు వేస్తున్నామని, ముఖ్యంగా పారిశుధ్యం పై, దృష్టి పెట్టి, త్రాగునీరుకు, కరెంటుకు, ఇబ్బందులు లేకుండా మా పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు.కొత్తగా వేసిన ఈ లైన్‌కు అనుగుణంగా ఈరోజు శివాలయం నుండి ములపేట జంక్షన్ వరకు వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వీధి లైట్ల ఏర్పాటు వల్ల విద్యార్థులు మరియు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# సొంత నిధులతో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**మునగపాక, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో మూల పేట గ్రామపంచాయతీ పరిధిలో మూల పేట మరియు గంగాదేవి పేట గ్రామాలలో పని చేసే పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ బిశెట్టి గంగ అప్పలనాయుడు కొన్ని సంవత్సరాల నుండి పనిచేసే కార్మికులకు సొంత నిధులతో బట్టలు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, అందులో భాగంగా ఈరోజు పనిచేసే పారిశుధ్య కార్మికులకు బట్టలను పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ బీ సెట్టి గంగ అప్పల నాయుడు అన్నారు, మన సంపాదనలో కొంతమేర ప్రజా సేవలకు ఉపయోగించడం ఆనందదాయకమని అన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ కాండ్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు గ్రామ పెద్దలు కాండ్రేగుల ఈశ్వర అప్పారావు కాండ్రేగుల జగన్నాథరావు గొంప నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# నేడు నాగులపల్లిలో హిందూ సమ్మేళనం

**మునగపాక, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో శ్రీ అన్నపూర్ణమ్మ ఆలయ ప్రాంగణం వద్ద హిందూ సమ్మేళనం ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు అనకాపల్లి బైపాస్ జంక్షన్ నుంచి హనుమాన్ శోభాయాత్రగా బయలుదేరి వచ్చి సభా వేదిక వద్ద హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపారు, పరమహంస పరివాజకులు పూజ శ్రీ స్వామి శ్రీనివాసనంద సరస్వతి స్వామి ప్రసంగిస్తారని, శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత భయ్యా వాసు పాల్గొంటారని తెలిపారు, కులాలు, ప్రాంతాలు, పార్టీలు, వేరైనా మనమంతా హిందువులు అనే భావనతో జీవించినప్పుడే మన దేశాన్ని ధర్మాన్ని ఆలయాలను, కాపాడుకోగలుగుతామనే నీ అన్నారు, నిర్వహకులు జగదీష్, వాసు, సర్వేశ్వరరావు, కన్న అప్పారావు, మల్ల ఉమా మహేష్, కర్రి వాసు, మల్ల కాళేశ్వరరావు, బొడ్డేడ భాస్కరరావు, దొడ్డి రాము, కొణతాల వెంకట్రావు, దాము నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో భూమి పాస్ పుస్తకాలు పంపిణీ

**– ఆర్డీవో ఆయేషా**



**మునగపాక, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో శనివారం రాజముద్రతో ముద్రించిన భూమి పాస్ పుస్తకాలను ఆర్డీవో అయ్యేషా, మండల తహసిల్దార్ పి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతులకు ఇచ్చిన పాస్ పుస్తకాలను, మీకు అందుబాటులో ఉన్న విఆర్వోలకి ఇచ్చేసి, కొత్త భూమి పాస్ పుస్తకాలను తీసుకోవాలని అన్నారు, ఈ పుస్తకాలలో ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత విఆర్వో, సర్వేయర్లను కలవాలని అన్నారు, వీఆర్వోలు పి సురేష్, సిహెచ్ జయకృష్ణ, ఎం కన్నారావు, అనకాపల్లి ఆవకాల సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, జనసేన పార్టీ నాయకుడు కాండ్రేగుల గాంధీ, ఆడారి జె కె నాయుడు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్ సి మోర్చా కోశాధికారిగా ప్రవీణ్ కుమార్



**మునగపాక, జనవరి 10, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ ఎస్ సి మోర్చా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ అధ్యక్షతన నూతన ఎస్ సి మోర్చా నూతన పదాధికారుల నియామక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పాల్గొని ఆయన చేతుల మీదుగా మునగపాక మండలం తిమ్మరాజు పేటకి చెందిన బాదం ప్రవీణ్ కుమార్ బీజేపీ ఎస్ సి మోర్చా కోశాధికారి గా బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు జిల్లా పార్టీ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# చూచు కొండలో సోలార్ పై అవగాహన సదస్సు



**మునగపాక, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో చూచుకొండ గ్రామంలో ఏపీ ఈపీడీసీఎల్ వారి ఈ ఈ రామకృష్ణ, ఏఈ జగదీష్ ఆధ్వర్యంలో సోలార్ పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరెంటు సర్వీస్ మీటర్ ఉన్న ప్రజలు సోలార్ వేయించుకుంటే ప్రభుత్వం 78000 సబ్సిడీస్తుందని, అలాగే సోలార్ సిస్టం వెలుతురు, ఎండకి, కరెంటు ఉత్పత్తి అయ్యి, పవర్ గ్రిడ్‌శ్రీ కి చేరుతుందని అన్నారు,మీ దగ్గర నుంచి ఉత్పత్తి అయిన కరెంటు ఎన్ని యూనిట్లు వచ్చినదో, దానికి సరిపడి అమౌంట్ మూడు నెలలకు ఒకసారి, మీ అకౌంట్లో జమ అవుతుందని అన్నారు, అలాగే ప్రభుత్వం ఇచ్చే పథకాలకు, 300 యూనిట్లు దాటితే పథకం వర్తించదు, అనే సమస్య కూడా ప్రజలకు ఉండదని ఏఈ జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్ రవి అన్నారు,

# కైట్స్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**అచ్యుతాపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** కైట్స్ విద్యా విహార్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను సంప్రదాయ రంగుల్లో ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణం మొత్తం రంగవల్లులు, గాలిపటాలు, భోగి మంటలతో పల్లె వాతావరణాన్ని తలపిస్తూ ఉత్సవభరితంగా మారింది. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు, గ్రామీణ క్రీడలు, పండుగ పాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో తల్లిదండ్రులు కూడా పాల్గొని పిల్లలతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయుల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యతో పాటు మన సంప్రదాయాల విలువలను విద్యార్థులకు తెలియజేసే విధంగా సాగాయి. ఈ సంక్రాంతి సంబరాలు విద్యార్థుల జ్ఞాపకాలలో చిరస్థాయిగా నిలిచిపోయేలా విజయవంతమయ్యాయి.

# భవాని విద్యానికేతన్‌లో పల్లె పరిమళరౌ సంక్రాంతి సంబరాల సందడి





**అచ్యుతాపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** శ్రీభవాని విద్యానికేతన్ సీబీఎస్‌ఈ పాఠశాల ప్రాంగణం సంక్రాంతి పండుగ వేడుకలతో గ్రామీణ శోభను సంతరించుకుంది. విద్యార్థులు హరిదాసులు, గొల్లభామలు, రైతులు, తదితర పల్లె యాసదారుల వేషధారణలో దర్శనమిస్తూ పాఠశాలను పల్లె వాతావరణంగా మలిచారు. యాస, వేషరౌ అచ్చమైన గ్రామీణ ప్రతిబింబం విద్యార్థుల మాటతీరు, నడక, హావభావాలు గ్రామీణ జీవన శైలిని అచ్చుగుద్దినట్లుగా ప్రతిబింబించాయి. ప్రతి వేషధారణ వెనుక దాగి ఉన్న వృత్తి, జీవన విధానం, సంస్కృతి విలువలను వారు సజీవంగా ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భోగి మంటలౌ ముగ్గులౌ జానపద కళల సందడి భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో పాఠశాల ప్రాంగణం పండుగ కళను సంతరించుకుంది. హరిదాసుల కీర్తనలు, డప్పుల మోత, జానపద గీతాలు సంక్రాంతి ఉత్సాహాన్ని మరింత పెంచాయి. చదువులతో పాటు సంస్కృతి బోధ కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, పల్లెటూరి జీవన విధానాన్ని ప్రత్యక్షంగా అనుభవించేలా ఈ వేడుకలను శ్రీభవాని విద్యాసంస్థలు నిర్వహించాయి. విద్యార్థులు తమ నటనా నైపుణ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు.సంప్రదాయాలకు విద్యతో అనుసంధానం సంక్రాంతి పండుగ ద్వారా గ్రామీణ సంప్రదాయాలు, మానవ సంబంధాలు, సంస్కృతి విలువలను విద్యార్థులకు చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ వేడుకలు పాఠశాల ప్రాంగణాన్ని ఆనందోత్సాహాలతో నింపాయి. పల్లె పరిమళంతో, పండుగ ఉత్సవంతో ఈ సంక్రాంతి సంబరాలు స్మరణీయంగా నిలిచాయి. విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు మూర్తి ప్రసాద్, కరెస్పాండెంట్ సంతోష్ కుమార్, డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపల్స్ శ్రీనివాసరావు, రామ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## మహిళా దొంగలను అరెస్టు చేసిన పోలీసుల

### - వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ రేవతమ్మ



**నర్సీపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణ లో మహిళా దొంగల కేసు ఛేదించిన నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, కే. డి. పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది.పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ అందించిన వివరాలు ప్రకారం 5 జనవరి 2026న సుమారు 01.30 సమయంలో ఏ ఎల్ పురం ఇండియన్ బ్యాంకులో కళ్ళుగప్పి నగదు దోచుకుపోయినట్లు తెలిపారు. నేరం జరిగినట్లు ఫిర్యాదుదారుకు తెలియరాలేదు. ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి తన డబ్బులను పెట్టిన బాగ్ లో చూసుకోగా, బ్యాగులో డబ్బులు లేకపోవడంతో. కేడి పేట పోలీస్ స్టేషన్ వారికి రిపోర్ట్ ఇవ్వడం జరిగినది. దీని ద్వారా కేడిపేట ఎస్.ఐ. మరియు సిబ్బంది సీసీ కెమెరా ఆధారంగా నేరం చేసిన వారి యొక్క ఫోటోలు గుర్తించి,వారి ఫోటో ల ను అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ క్రైమ్ బ్రాంచెస్ వాళ్ళతో ఫోటోస్ ను గుర్తించగా నేరస్తులు తాడేపల్లిగూడెంకు చెందిన కుంబమ్ నాగమణి మరియు యెరసాని దేవి లు పాత నేరస్తులుగా గుర్తించి. తద్వారా డిఎస్పి నర్సిపట్నం శ్రీనివాసరావు నర్సిపట్నం రూరల్ సి.ఐ. రేవతమ్మ యొక్క ఉత్తర్వులు మేరకు టీమ్స్ ఫార్మ్ చేసి చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్రంగా గాలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. నేరస్తులు శరభన్నపాలెం ప్రాంతంలో అనుమానాస్పదం గా తిరుగుతున్నారని గ్రామస్తుల ఇచ్చిన సమాచారం మేరకు మధ్యవర్తుల సమక్సం లో కేడిపేట ఎస్.ఐ. మరియు సిబ్బంది వెళ్ళి అనుమానాస్పద వ్యక్తులని పట్టుకొని ,వారి వద్ద నుండి డబ్బులను రికవరీ చేయటం జరిగింది అని తెలిపారు వీరిని విచారించగ వీరు పాత నేరస్తులు, పలు కేసుల్లో జైల్ కి వెళ్ళి బైల్ పై బయటకు వచ్చి దొంగతనాలు చేస్తుంటారు. వీరిలో కుంబ నాగమణికి 2024 సం. లో గాజువాక పి. స్ , 2017 సం. లో తాడేపల్లి గూడెం పి. స్ మరియు 2023 సం. లో భద్రాచలం పోలీసు స్టేషన్ లలో కేసులు వున్నట్లు తెలిపింది. పై కేసులు లో జైల్ కి వెళ్ళి అదే నేరాలు మరలా చేసి పోలీస్ లకి ఈ దినం ఈమె మరియు దేవీ పట్టుబడినారు. వీళ్ళు తాడేపల్లి గూడెం చెందిన వారు, వీళ్ళు గ్రూప్ లగా ఏర్పడి రద్దీ ఉన్న ప్రదేశాలలో ఎక్కడైనా సంతలు, తీర్థయాలు, బ్యాంక్ లు, ఆర్. టి. సి. కాంప్లెక్స్ లు, దేవాలయాలు మొదలగు ప్రాంతాలను రక్కీ చేసుకొని దొంగతనాలు చేస్తుంటారు. దొంగ తనం చేసేటపుడు మొదటగా వారిలో ఒక వ్యక్తిని పంపించి జనాలు లో కలిసి పోయు, ఒంటరిగా ఉన్న మహిళలు ను మరియు వృద్దులను గాని టార్గెట్ చేసి డబ్బులు వారిని మాటలు లో పెట్టి, బంగారం మరియు ఇతర విలువైన వస్తువులు గాని కాజేసి పక్కనున్న వారి గ్రూప్ నకు చెందిన వేరే వ్యక్తికి ఇచ్చేసి అక్కడ నుండి చాక చక్యంగా తప్పించుకొని వెళ్లిపోతుంటారు. ఈ ముఠా సబ్యులు గ్రామాలు లో ఎవరికి అనుమానం రాకుండా ఉండటానికి చంటి పిల్లలను ఎత్తుకొని, పాత సామానులు కొంటాం, జుట్టు కొంటాం, ప్లాస్టిక్ సామానులు కొంటాం, వస్తువులుకు మెరుగులు పెడతాం అని చెప్పి, ప్రజలను ఏమార్చి దొంగతానలు చేస్తుంటారు, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, పై ఆనవాళ్ళు గల వ్యక్తులు గ్రామాలు లో తిరుగుతుంటే పోలీస్, 112, 100 కాల్ కు తెలియజేయాలి. ఈ కేసులో ఎస్.ఐ కేడీపేట మరియు సిబ్బంది ఈ ముద్దాయిలని పట్టుకొని వారి వద్ద నుండి 50 వేల నగదును రికవరీ చేయడం జరిగింది. ఉన్నతాధికారులు ఎస్.ఐ కేడీపేట మరియు సిబ్బందిని అభినందించారు అని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**మెలియాపుట్టి, జనవరి 10, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ ప్రభావతి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈ మేరకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బైపోతు చంద్రశేఖర రావు భార్య బైపోతు సరస్వతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని ఎమ్మెల్యే ఎంజిఆర్ పరామర్శిశీచి అనారోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు నంబాళ్ల వెంకటరావు, గ్రామ సర్పంచ్ తనయుడు మాలతి శ్రీధర్, వసంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణకుమారి సేవలు అమోఘం



**అరకులోయ, జనవరి10, మేజర్‌న్యూస్:** మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్ఏసిపి) రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి సేవలు అమోఘమని ఈ ప్రాంతీయులు చెబుతున్నారు. దారిద్యరేఖకు దిగువనున్న కుటుంబాలు,అర్ధాకలితో అలమటిస్తున్న కార్మికులు, ఆపదలో ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్న నిరుపేద గిరిజనులు,నవజాత శిశువులు,పాఠశాలలు, కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ,విద్యార్థులకు తన వంతు సాయం చేస్తూ వివిధ రూపాల్లో ఆదుకుంటున్న కృష్ణకుమారి సేవలు మరువలేనివని ఇక్కడి గిరిజన ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.అరకులోయ మండలం,పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోగల ఎండపల్లివలస కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో గత కొంత కాలం నుంచి ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న గిరిజన మహిళ కృష్ణకుమారి మానవతా దృక్పథంతో ఈ ప్రాంత వాసులకు తమ వంతు సేవలందిస్తూ సంతృప్తి చెందుతున్నారు.చాలీచాలని వేతనంతో బతుకు బండిని ఈడ్చుకువస్తున్న ఈ సేవకురాలు సేవా కార్యక్రమాల పట్ల మక్కువతో తన వేతనంలో కొంత సొమ్మును నిరుపేదలకు కేటాయించి ఆదుకుంటున్నారు.ఈ నేపథ్యంలో అందరి మన్ననలు ఆమె అందుకుంటున్నారు. తాజాగా స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలోని ఎస్ ఎన్ సి యు లో నవజాత శిశువులకు హెచ్ఆర్ఏసిపి స్టేట్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ కె.కృష్ణకుమారి ఉన్నిదుస్తులు శనివారం పంపిణీ చేసి నవజాత శిశువుల తల్లిదండ్రులు, ఆసుపత్రి సిబ్బంది నుంచి అభినందనలు అందుకున్నారు.ఈ గిరిజన మహిళ ఉద్యోగి సేవలను గుర్తించిన పలు సంస్థలు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు,గిరిజన మేధావులు అనేక పర్యాయాలు సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.

## ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




**అరకులోయ, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,అన్ కాల్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఎస్ ఆర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొరకు ఏపీఎస్ ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తులసీరామ్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్,సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి,యూనియన్ గౌరవ అధ్యక్షుడు వి. ఉమామహేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను శనివారం కలిసి యూనియన్ నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల స్థానంలో ప్రస్తుతం పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను,హెయిర్ బస్ అండ్ కాల్ డ్రైవర్లను వారి సీనియార్టీ ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించాలని, సంస్థలో ప్రస్తుతం డేటా ఎంట్రీ ఆపరేటర్,టైపిస్టులుగా అతి తక్కువ వేతనం 11,786 రూపాయలతో పని చేస్తున్న వీరికి కనీస వేతనం 25వేల రూపాయలు అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రంలో పేర్కొన్నారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన అన్ని ప్రభుత్వ సేవలు వర్తింపు చేయాలని,అదేవిధంగా మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ లీవులు 180 రోజులు అమలు చేయాలని, డిపో గ్యారేజీలు,ఇతర విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ లేబర్ డిపార్ట్మెంట్ జారీచేసిన సెలవులు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారేజీలోయాడాది పూర్తిచేసిన శ్రామికులకు సెమీస్కిల్డ్ అమలు చేయాలని కోరారు.యూనియన్ నాయకుల ద్వారా వినతి పత్రం అందుకున్న ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సంక్రాంతి పండుగకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

### - గృహాలకు లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేస్తాం - పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్



**నర్సీపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం ప్రజల సంక్రాతి పండుగకు స్వగ్రామాలకు, లేదా ఇతరప్రాంతాలకు వెళ్లేవారు తమ విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలని, పోలీసులకు సమాచారం అందిస్తే ప్రత్యేకంగా "లాక్డ్ హౌస్ మానటరింగ్ సిస్టం" ద్వారా ఆ ఇంటికి భద్రత కల్పిస్తామని నర్సీపట్నం పట్టణ సిఐ షేక్ గఫూర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సంక్రాతి పండుగను పురస్కరించుకొని సొంత ఊరికి వెళ్లాల్సి వస్తే వారు విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో - భద్రపర్చుకోవాలన్నారు. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే, స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇస్తే వారి ఇళ్లపై పోలీసు సిబ్బందితో ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. వారి ఇంటిలోనే ప్రత్యేకంగా కెమెరా ఏర్పాటు చేసి నిఘా పెడతామని తెలిపారు మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. మీ ఇంట్లో సీసీ కెమేరాలు ఉన్నట్లయితే దాని ద్వారా ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని పరిసర ప్రాంతాలను లైవ్ లో ప్రత్యక్షంగా చూస్తూ - ఉండాలన్నారు. ఊరికి వెళు న్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయల్ 100 కి సమాచారం అందించాలని సీఐ గఫూర్ తెలిపారు. ఈ పండగ సమయంలో బస్ స్టేషన్లు, ఇతరత్రా జనసమ్మర్ధ ప్రదేశాలలో మన దృష్టిని మళ్లించి దొంగతనం చేసేవాళ్లు సంచరిస్తూ ఉంటారని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్సైలు జే రమేష్, జి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## హెూమి బాబా క్యాన్సర్ హాస్పటల్ పరిశోధన వారు ఉచిత స్క్రీనింగ్ పరీక్షల



**విమాడుగుల, జనవరి 10, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం కింతలి గ్రామంలో హెూమీ బాబా హాస్పటల్ రీసెర్చ్ డిపార్ట్మెంట్ వారు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నోరు రొమ్ము మరియు గర్భాశయం క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు శ్రీలంక నేపాల్ నుండి ప్రముఖ వైద్యులు ముఖ్య అతిధులుగా విచ్చేశారు అలాగే అగనంపూడి డాక్టర్ మరియు కింతలి పిహెచ్ వైద్యులు ఆధ్వర్యంలో క్యాన్సర్ పై శ్రీలంక నుండి వచ్చిన వైద్యులు క్యాన్సర్ ఏవిధంగా వస్తుందని ప్రజలకు తెలియజేశారు అలాగే రాకుండా తగు జాగ్రత్త పడాలని కొన్ని సలహాలు సూచనలు వైద్యులు ప్రజలకు అందించారు కింతలి పరిసర ప్రాంత ప్రజలు హాజరై స్కినింగ్ పరీక్షలు చేయించుకున్నారు సుమారు 50 నుండి 100 మంది వరకు ఈ పరీక్షలు చేశారని వైద్యులు చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో బహుజన జెండా ఎగరవేయాలి

**: మాజీ డీజీపీ డాక్టర్ జె. పూర్ణచంద్రరావు – రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన బహుజన బొట్టా నాగరాజు**



**నర్సీపట్నం, జనవరి 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో బహుజన జెండా ఎగరవేయాలని ఏఐబీఎస్‌పీ జాతీయ కోఆర్డినేటర్, మాజీ డీజీపీ డాక్టర్ జె. పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా బీఎస్పీ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకు నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన బహుజన బొట్టా నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బహుజన అభ్యర్థులను పోటీలో నిలపాలని, కమ్మ, రెడ్డి వర్గాల పార్టీలను ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నిజమైన సామాజిక న్యాయం జరగాలన్నా, పాలనా ఫలాలు అందాలన్నా బహుజన రాజ్యం రావాలని ఆకాంక్షించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో పటిష్టమైన ఉద్యమ నిర్మాణాన్ని చేపట్టి, ప్రజా పక్షాన పోరాటాలు నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## ఇకపై ప్రతినెల పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**: తాసిల్దార్ అంబేద్కర్**



**రావికమతం, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఇకపై ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 9వ తేదీ వరకు పట్టాదారుపాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ ఈనెల 9వ తేదీకి పూర్తి చేయాల్సి ఉందన్నారు. అయితే రైతులు సంక్రాంతి పనులు, వ్యవసాయ పనులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడంతో రాష్ట్రంలో ఒక అనకాపల్లి జిల్లాలోనే పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం వెనుకబడిందని తెలిపారు. ఈ కారణంగా పంపిణీ కార్యక్రమం ఆదివారం వరకు పొడిగిస్తూ కలెక్టర్ అదేశాలు జారీ చేశారని చెప్పారు. ఇది ఇలా ఉండగా పట్టాదార్ పాస్ పుస్తకాలు తప్పులు సవరించుటకు ప్రతి నెల పదవ తేదీ నుంచి వారం రోజుల వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ తప్పులను మండల, డివిజన్ స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. వీటిని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపుతామని తెలిపారు. తప్పులు సవరించిన పాస్ పుస్తకాలు తమ కార్యానికి చేరుకున్న వెంటనే వీటిని గ్రామసభల ద్వారానే పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ దృష్ట్యా ప్రతి రైతు పాస్ పుస్తకం తీసుకునే ముందు క్షుణ్ణంగా పుస్తకాన్ని పరిశీలించాలని తప్పులు ఉన్నయెడల తమ సిబ్బందికి తిరిగి ఇచ్చేయాలని చెప్పారు.

## గాస్థానికలో అలరించిన సంగీత లహరి



**అనకాపల్లి, జనవరి 10, మేజర్‌న్యూస్:** స్థానిక వివేకానంద సంగీత లహరి (శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో పుణ్యా ధనుర్మాస సందర్భంగా అనకాపల్లి గాంధీనగరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం సాయంత్రం 6 గంటలకు భక్తి గీతాలాపన కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ కే విష్ణుమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తితో పాటు ప్రముఖ గాయకులు చింత సాయి, సోమేశ్వరరావు, గౌరీ అన్నమాచార్య, ఇతర భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు రామ జోగి నాయుడు, కే సాయి, కీబోర్డ్ ఈశ్వరరావు, తబలా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు జారితే అంతే ఆసుపత్రికే

**– బిజరిమానా వేసినా పోలీసులు వాహనదారులుకు**



**అచ్యుతాపురం, జనవరి 10 , మేజర్‌న్యూస్:** పారిశ్రామికంగా దినదిన అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురం ప్రాంతంలో కూలీలను, కార్మికులను నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు తరలిస్తున్నారు. కూలీలను కార్మికులను విధులకు తరలించేటప్పుడు సదరు కాంట్రాక్టర్లు కనీసం వారిని సురక్షితంగా తరలించడానికి ఏర్పాట్లు చేయకపోవడం గమనార్హం. గత రెండు రోజుల నుండి పోలీసులు వాహనదారులకు జరిమానా విధిస్తున్న బేఖాతరు చేస్తున్నారు. శనివారం తెల్లవారుజామున పూడిమడక రోడ్లు ఏ షిఫ్ట్ కి తరలిస్తున్న వాహనాలు రెండు పోటీ పోటీగా ఓవర్ స్పీడ్ లో వెళు న్నాయి. పైగా ఒక వాహనంలో డోర్ పై కూర్చొని మొబైల్ చూస్తూ ప్రయాణిస్తున్నాడు. పట్టు జారితే ప్రమాదమైన తెలిసినా పట్టించుకోని కాంట్రాక్టర్లు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఒకే కాన్పులో రెండు ఆవు పేయ్యిలు జననం



**అచ్యుతాపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో రామన్నపాలెం గ్రామానికి చెందిన రైతు రాజాన ప్రసాద్ ఆవుకు ఒకే ఈతలో రెండు పెయ్యిలు( ఒక ఆడపెయ్య ఒకమగపెయ్య) శనివారం జన్మించాయి. రెండు పెయ్యిలు తల్లి ఆరోగ్యంగా ఉందని రైతు ఆనందం వ్యక్తం చేశారు. పశువైద్యా ధికారి జగదీష్ వద్ద ప్రస్తావించగా కృత్రిమ గర్భాదారణ సమయంలో ఒక అండసా యానికి ఒక వీర్యం కలవడం ఈ పెయ్యి లు జన్మనించడం సాధారణంగా జరుగుతుందని ఒకేసారి రెండు అండాశయాలు విడుదల రెండు వీర్యాలతో కలవడం ద్వారా రెండు పెయ్యిలు పుట్టే అవకాశం ఉందన్నారు. ఇలా ఒకే కాన్పులో రెండు పెయ్యలు జన్మించడం ఐదునుండి ఏడుశాతం అరుదుగా జరుగుతాయన్నారు.

## నయనమ్మపాలెం ఎస్ ఇ జెడ్ కాలనీలో భారీవాహనాల రాకపోకల వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు

**అచ్చుతాపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో నయనమ్మపాలెం ఎస్ ఇ జెడ్ కాలనీలో నిరంతరం భారీవాహనాలు తిరగడం వల్ల విపరీతంగా దుమ్ము దూళి ఎగురుతోంది. ఈ దుమ్ము కారణంగా కాలనీ వాసులకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు, దగ్గు, కంటి మంటలు, చర్మ అలర్జీలు వంటి అనేకఅనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సరైన రోడ్లు లేకపోవడం, నీరు చల్లకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రజలు ఇళ్లలో కిటికీలు, తలుపులు కూడా తెరవలేని స్థితి ఏర్పడింది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి, భారీవాహనాల రాకపోకలను నియంత్రించడం, రోడ్లపై నీరు చల్లడం, శాశ్వత రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. నయనమ్మపాలెం ఎస్ ఇ జెడ్ కాలనీ వాసులు.

## కశింకోటలో “డ్రగ్స్ వద్దు బ్రో”

**– యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**

**– సెయింట్ జాన్స్ పాఠశాలలో అవగాహన సదస్సు**



**కశింకోట (అనకాపల్లి), జనవరి 10, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో శనివారం “డ్రగ్స్ వద్దు బ్రో” ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో కశింకోట ఎస్ హెచ్ ఓ స్వామి నాయుడు, ఎస్ఐలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్, సిబ్బంది విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం ఏ విధంగా దెబ్బతింటుందో విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగం వల్ల ఎదురయ్యే కఠినమైన చట్టపరమైన పరిణామాల గురించి హెచ్చరించారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని, తమ లక్ష్యాల వైపు పయనించాలని సూచించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శంగా అనకాపల్లి వర్తక సంఘం

### : మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 10, మేజర్‌న్యూస్:** అందరికీ ఆదర్శంగా అనకాపల్లి వర్తక సంఘం నిలుస్తోందని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆదినారాయణ హై స్కూల్ స్థాపించి 75 సంవత్సరాలు మరియు కొణతాల వెంకటస్వామి నాయుడు ప్రసూతి హాస్పిటల్ (గోసాసుపత్రి) స్థాపించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భముగా అనకాపల్లి రింగ్ రోడ్డులో గల ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ అనకాపల్లి కి ప్రత్యేకత ఉందని అనకాపల్లి పేరు చెప్తే మనకి వెంటనే జ్ఞాపకం వచ్చేది అనకాపల్లి వర్తక సంఘం. అనకాపల్లికి ఈ వర్తక సంఘానికి విడదీయరాని అనుబంధం ఎంతో ఉందని మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్థాపించబడ్డ సంఘం ఈ గౌరీ సంఘం, ఎవరిమీద ఆధారపడకుండా స్వయం శక్తితో బతకాలనే, స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలని ఆయన పిలుపు మేరకు పెద్దలందరూ కలిపి 1942 లో ఈ వర్తక సంఘాన్ని స్థాపించడం, దీని ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతు ప్రజలు ప్రయోజనాలు, వర్తక ప్రయోజనాలు, కార్మిక ప్రయోజనాలు, గ్రామ ప్రయోజనాలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో మనమే అభివృద్ధి పరుచుకోవాలని ఈ సంస్థను స్వతంత్రం రాకముందు స్థాపించారు. ఈ సంస్థ ద్వారా ప్రసూతి హాస్పిటల్, కాలేజీలు స్కూల్లో నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ సంస్థ చేసే ధర్మం ద్వారా ఎన్ని ఆటుపోట్లు వచ్చిన సుదీర్ఘంగా 83 సంవత్సరాల నిలబడిందంటే పెద్దలందరూ కలిసి త్రికరణ శుద్ధిగా పనిచేయడం అని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన గైనకాలజిస్టచే ఉచిత గా వైద్య సేవలు అందించిన ఏకైక వైద్యాలయం మన వర్తక సంఘ వారి సేవా దృక్పథనికి నిదర్శమని అనకాపల్లి వర్తక సంఘం వెంకటస్వామి నాయుడు 100 పడకల ప్రసూతి ఆసుపత్రి లో నామమాత్రపు ఫీజుతో అత్యుత్తమ ఉత్తమ సేవలందిస్తున్న ప్రసూతిని నిలియం అన్నారు. అలాగే పిల్లలు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని వారు ఉన్నారని భావించి గవర్నమెంట్ ఫీజుల తరహా ఈ వర్తక సంఘం కాలేజ్ నడపబడుతుందని అన్నారు. ఇలాంటి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇలాంటి సంస్థ ను మనం కాపాడుకోవాలని అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సంస్థ మీద ఆధారపడి కార్మికులను కాపాడుకోవాలని, దానికోసం ఈ మార్కెట్ బెల్లం మార్కెట్లో ఒక రైతు బజారు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా వారికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. అలాంటి ఈ రోజున పండగ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వలె సుమారు 4000 మంది పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ అభినందనదాయకము అని ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల లక్ష్మీనారాయణ మరియు వర్తక సంఘ యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

# పెందుర్తి పరిధిలో అక్రమ జూదం, కోడి పందాల పై కఠిన చర్యలు

### : సీఐ సతీష్ కుమార్ వార్నింగ్



**పెందుర్తి, జనవరి 10, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, రాబోయే పండగల నేపథ్యంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు, పేకాట, గుల్లాట తదితర అక్రమ జూద కార్యకలాపాలు జరగకుండా నివారించుటకు పెందుర్తి సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.పండగల సమయంలో కొన్ని ప్రాంతాలలో అక్రమ కార్యకలాపాలు జరగవచ్చుననే విశ్వసనీయ సమాచారం మేరకు,నాలుగు (04) ప్రత్యేక పోలీస్ బృందాలను (స్పెషల్ టీమ్స్) ఏర్పాటు చేసి, వాటిని నలుగురు సబ్--ఇన్స్పెక్టర్లతో సూపర్వైజింగ్ చేయిస్తూ, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర నిఘా మరియు గస్తీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక బృందాలు కరకవానిపాలెం, ఎస్.ఆర్.పురం, చింతలగ్రహారం, లక్ష్మీపురం, చింతగట్ల, జెర్రిపోతులపాలెం, చీమలపల్లి, పోర్లుపాలెం, నారవ తదితర గ్రామాల అవుట్‌స్కర్ట్స్ ప్రాంతాలలో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టాయి. పోలీసుల సమర్థవంతమైన ముందస్తు చర్యలు, నిరంతర గస్తీ మరియు కఠిన నిఘా కారణంగా, పై ప్రాంతాలలో ఏ విధమైన కోడి పందాలు గాని, జూద కార్యకలాపాలు గాని జరగకుండా పూర్తిగా నివారించబడినవి. ప్రస్తుతం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. అక్రమ జూద కార్యకలాపాలలో పాల్గొనడం నేరమని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పెందుర్తి పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా పండగలు జరుపుకోవాలని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించకూడదని హెచ్చరించారు.

# పెందుర్తి లో బెల్ట్ దుకాణ పై పోలీసులు దాడి..!




**పెందుర్తి, జనవరి 10, మేజర్‌న్యూస్:** విశాఖ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం బెల్ట్ దుకాణాల పై పెందుర్తి పోలీసులు బెల్ట్ తీస్తున్నారు.పక్క సమాచారం తో దాడులు నిర్వహిస్తున్నారు.పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ సూచనలతో తాజాగా కరకవానిపాలెం ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. అల్లు శ్రీనివాసరావు అనే వ్యక్తి తన పాన్ షాప్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు గుర్తించారు.వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని,అతని వద్ద నుండి 180 మి.లీ. విస్కీ బాటిల్స్ (10) ను స్వాధీనం చేసుకొని, అతనిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేశారు. అక్రమంగా మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెందుర్తి పోలీసులు హెచ్చరిస్తున్నారు. అలాగే, ఎవరైనా అక్రమ మద్యం విక్రయం గురించి సమాచారం ఉంటే, ప్రజలు 112 నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి మరియు వెంటనే తగిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## కోడిపందాలు, పేకాటాలు నిర్వచిస్తే కఠిన చర్యలు

### - గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేస్తున్న స్థానిక ఎస్ఐ శ్రీనివాసరావు



**బుచ్చయ్యపేట, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని గ్రామాలలో పోలీసులు సమావేశాలు నిర్వహించి కోడి పందాలు, పేకాట, గుల్లాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు నిర్వచించి కూడదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బుచ్చయ్యపేట ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విజయరామరాజుపేట, తురకలపూడి, బుచ్చయ్యపేట, తదితర గ్రామాల్లో ప్రజలతో సమావేశం అయ్యారు. ఎవరైనా కోడి పందాలు, పేకాట, గుల్లాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు

### - యంగ్ డైనమిక్ నాయకుడు స్వామి..



**దుంబ్రిగుడ, జనవరి 10, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఏజెన్సీ సంప్రదియమైన పండుగ సంక్రాంతి పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని యంగ్ డైనమిక్ గ్రామ పెద్దరాయుడు ఎం. స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించే గొప్ప పండుగ సంక్రాంతి పండుగ అని చెప్పారు. సంక్రాంతి పండుగ పూర్వికుల జ్ఞాపకాలను గుర్తు చేస్తుందని చెప్పారు. మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి పండుగ నిర్వహించేందుకు మండల యూత్ తో పాటు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నయనమ్మపాలెం ఎస్ ఇ జెడ్ కాలనీలో భారీవాహనాల రాకపోకల వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు

**అచ్చుతాపురం, జనవరి 10, మేజర్‌న్యూస్:** మండలంలో నయనమ్మపాలెం ఎస్ ఇ జెడ్ కాలనీలో నిరంతరం భారీవాహనాలు తిరగడం వల్ల విపరీతంగా దుమ్ము దూళి ఎగురుతోంది. ఈ దుమ్ము కారణంగా కాలనీ వాసులకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు, దగ్గు, కంటి మంటలు, చర్మ అలర్జీలు వంటి అనేకఅనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సరైన రోడ్లు లేకపోవడం, నీరు చల్లకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రజలు ఇళ్లలో కిటికీలు, తలుపులు కూడా తెరవలేని స్థితి ఏర్పడింది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి, భారీవాహనాల రాకపోకలను నియంత్రించడం, రోడ్లపై నీరు చల్లడం, శాశ్వత రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. నయనమ్మపాలెం ఎస్ ఇ జెడ్ కాలనీ వాసులు.

## అవంతి కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**తగరపువలస, జనవరి 10, మేజర్‌న్యూస్:** అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి విద్యాసంస్థల ఛైర్మన్, మాజీ మంత్రివర్యులు, గౌరవనీయులైన శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు ఆదేశాల మేరకు శనివారం సంక్రాంతి సంబరాలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు వారి సాంప్రదాయాలను తెలియజేయాలన్న ఉద్దేశముతో కళాశాలలో ప్రతీ ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని అవంతి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక గారు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులలో నాగరికత, సాంప్రదాయ విలువలు పెంపొందుతాయని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి బులుసు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా వచ్చి సంక్రాంతి పండుగ విశేషాలను, వాటి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియచేశారు. ప్రత్యేక అతిథిగా పల్సర్ బైక్ రమణ గారు వచ్చి తనయొక్క హుషారైన గీతాలను ఆలపించి విద్యార్థులను ఉర్రుతలూగించారు అనంతరం భోగి మంటలు వెలిగించి అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. విద్యార్థులు రంగు, రంగుల రంగవల్లికలతో సంక్రాంతి ముగ్గులును వేసి ఆలరించారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల అలంకరణలు, డూడూ బసవన్న ఆట పాటలు, నృత్యాలు, గొబ్బెమ్మలు, తెలుగువారి పిండి వంటలు, గాలి పటాలు ఎగురవేస్తూ విద్యార్థులు కేరింతలాడారు, కరతాళ ధ్వనులతో పాటు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగాణం శోభయామానంగా మారింది. మెహంది, సంక్రాంతి పండుగ విధానము తెలిపే పోస్టర్లు, గ్రామీణ వాతావరణము, జీవన విధానమును తెలియజేసే విదంగా గృహసముదాయాలతో శోభాయమానంగా అలంకరించారు. కోలాటము, దాండియా ఆటలు ఆడి విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలు వేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షనీయంగా నిలిచారు. సంక్రాతి పండగ సందర్భముగా విద్యార్థిని, విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులను ప్రధానం చేసారు. ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ గారు, డైరెక్టర్లు డా. ఏ. చంద్రశేఖర్ గారు, ఎస్. విశ్వ ప్రసాద్ గారు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పూర్ణ నాగశ్రీ గారు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ గారు, పాలిటెక్నిక్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. జగదీశ్వరరావు గారు, వివిధ విభాగాధిపతులు, ఆధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంలో "సంక్రాంతి" పండుగ శోభ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 10, మేజర్‌న్యూస్:** తెలుగు వారి అతి పెద్ద పండుగలలో ఒకటైన సంక్రాంతి రాక సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ముందస్తు పండుగ సంబరాలు శనివారం అట్టహసంగా ప్రారంభంఅయ్యాయి. తెలుగు దనం ఉట్టి పడేలా సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థిని, విద్యార్థులు విశ్వవిద్యాలయ ఆవరణంలో సందడి చేశారు. ఎప్పుడూ జీన్స్ ఫ్యాంట్ వంటి ఆధునిక వస్త్ర ధారణతో కేంపస్‌లో తిరుగాడే విద్యార్థులు ఒక్కసారిగా పంచెలు, చీరలు, ఓణీలతో తరగతులకు హజరుకావడంతో పాటు గీతం ప్రాంగణంలోని రహదారులపై రంగ వల్లులను తీర్చి దిద్దుతూ సంక్రాంతి శోభను ముందుగానే తీసుకువచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజిలకు చెందిన విద్యార్థులు రంగోలీ పోటీ, సంప్రదాయ వేషధారణ పోటీలలో సంక్రాంతి సంబరాలకు ఉత్సాహన్ని నింపారు. బోధన, బోధనేతర సబ్బంది సహితం విద్యార్థులతో కలసి సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. గీతంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు తెలుగు వారి సంప్రదాయాలను తెలియజెప్పడానికి ఈ వేడుకలు ఉపయోగపడతాయని గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్ పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలతో గీతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కేసులను త్వరగా ఛేదించాలి..

## - నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి





(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

పోలీస్,న్యాయవ్యవస్థ, పౌర సమాజం మధ్య సమన్వయం అవసరమని నగర పోలీసు కమీషనర్ తెలిపారు. సీపీ డా.శంఖబ్రత బాగ్చి,వాసవ్య మహిళా మండలి సంయుక్తంగా కలిసి పోక్సో చట్టం కింద బాలల రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి అనే అంశం పై నిర్వహించిన సమావేశంలో సిపి మాట్లాడారు.ఆధునిక సాంకేతికత, ఫోరెన్సిక్ పద్ధతుల వినియోగం ద్వారా సాక్ష్య సేకరణను మెరుగుపరచడం, ఆలస్యాలను తగ్గించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తుల రాజశేఖర్ కోర్టు ప్రక్రియల్లో ఎదురయ్యే సవాళ్లు- సాక్ష్య సమస్యలు, విధానపరమైన ఆలస్యాలు – గురించి స్పష్టంగా చర్చించారు. కేసులను సున్నితంగా నిర్వహించడం, పట్టుదలతో ముందుకు సాగడం అవసరమని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎడిసిపి (అడ్మినిస్ట్రేషన్), డిసిపిలు, ఏసీపీలు, ఎస్ హెచ్ ఓలు, పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తుల రాజశేఖర్, అలాగే నగరంలోని ఎం ఎస్ కె ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిజిటల్ మానసిక సామాజిక ప్రభావాన్ని చూపుతున్నాయి





**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 10, మేజర్‌న్యూస్:** ఏ ఐ డిజిటల్ మీడియా మానవ ఆలోచన, భావోద్వేగాలు సంబంధాలను మార్చాయని ఏ యూ కాలేజీ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్, డైరెక్టర్, సెంటర్ ఫర్ సైకలాజికల్ అసెస్మెంట్ అండ్ కౌన్సెలింగ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. వి. ఆర్. రాజు అన్నారు. 9,10 తేదీ లలో రెండవ ఇంటర్ నేషనల్, 3 వ నేషనల్ కాంగ్రెస్ కాన్ఫరెన్స్ కన్యాకుమారి లో జరిగింది. ఈ సదస్సు లో మానవ జ్ఞానం పరస్పర చర్యలపై అల్ డిజిటల్ మీడియా యొక్క మానసిక సామాజిక ప్రభావం పై ప్రసంగం చేసారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాజు తెలియజేస్తూ నిరంతర డిజిటల్ వలన సాంకేతిక ఒత్తిడి అభిజ్ఞా ఒత్తిడికి దారితీస్తుందిని చిన్న పిల్లలలో, అధిక స్క్రీన్ ఎక్స్‌పోజర్ వర్చువల్ ఆటిజం లాంటి లక్షణాలకు దోహదం చేస్తుందన్నారు. భారతీయ మనస్తత్వశాస్త్రం జ్ఞానాన్ని కేవలం సమాచార ప్రాసెసింగ్‌గా చూడదని, మానవుడిని మనసు, బుద్ధి, అహంకార, చిత్తాల ఏకీకరణగా అర్థం చేసుకుంటుంది. డిజిటల్ మీడియా ఈ పొరలన్నింటినీ ప్రభావితం చేస్తుందన్నారు. సమతుల్యత సాంకేతికతను తిరస్కరించడం కాదు, చేతన ఏకీకరణను కోరుకోవాలి. ఏ ఐ ధర్మ-నైతిక బాధ్యత మానవ సంక్షేమం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన సాధనంగా ఉండాలి. డిజిటల్ మీడియా మానసిక శ్రేయస్సును అణగదొక్కకుండా సేవ చేయాలిని సూచించారు. ఉన్నతాధికారులు, సహోద్యోగులు,,పండితులు, విద్యార్థులు ను ఉద్దేశం తో మాట్లాడుతూ మానవ ఆలోచన సామాజిక జీవితం యొక్క రూపురేఖలను పునర్నిర్వచించే ఇతివృత్తం – మానవ జ్ఞానం మరియు పరస్పర చర్యలపై కృత్రిమ మేధస్సు డిజిటల్ మీడియా యొక్క మానసిక సామాజిక ప్రభావం –గురించి తెలిపారు. ఇది సరైన సమయం అని నేను భావిస్తున్నాను. సాంకేతికత ఎల్లప్పుడూ మానవ ప్రవర్తనను రూపొందిస్తున్నప్పటికీ, ప్రస్తుత యుగాన్ని వేరు చేసేది డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు మన ఆలోచన, అనుభూతి, సంబంధం మన స్వీయ భావనలో కూడా జోక్యం చేసుకునే లోతు, డిజిటల్ మీడియా యొక్క అధిక వినియోగం భావోద్వేగ ఆధారపడటం, అనుబంధ ఇబ్బందులు పెరిగిన ఒంటరితనాన్ని పెంచుతుంది, ఎందుకంటే వర్చువల్ పరస్పర చర్యలు అర్థవంతమైన మానవ సంబంధాలను భర్తీ చేస్తాయి. నిరంతర డిజిటల్ నిశ్చితార్థం సాంకేతిక ఒత్తిడి అభిజ్ఞా ఒత్తిడికి దారితీస్తుంది, ఇది శ్రద్ధ మానసిక శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. చిన్న పిల్లలలో, అధిక స్క్రీన్ ఎక్స్‌పోజర్ ఆలస్యంగా మాట్లాడటం బలహీనమైన సామాజిక పరస్పర చర్యతో సహా వర్చువల్ ఆటిజం లాంటి లక్షణాలకు దోహదం చేస్తుంది, ఇది బుద్ధిపూర్వక వయస్సుకు తగిన డిజిటల్ వాడకం యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుంది. సాంప్రదాయిక మానసిక దృక్కోణం నుండి, డిజిటల్ మీడియా శ్రద్ధ, జ్ఞాపకశక్తి, అభ్యాసం, భావోద్వేగ నియంత్రణ నిర్ణయం తీసుకోవడాన్ని గణనీయంగా మార్చాయి, లోతు, ప్రతిబింబం ప్రామాణికత కంటే వేగం, తక్షణం దృశ్యమానతకు అనుకూలంగా ఉన్నాయి. అయితే, భారతీయ మనస్తత్వశాస్త్రం మార్పులను అర్థం చేసుకోవడానికి మరింత సమగ్రమైన చట్రాన్ని అందిస్తుంది. భారతీయ మనస్తత్వశాస్త్రం జ్ఞానాన్ని కేవలం సమాచార ప్రాసెసింగ్‌గా మాత్రమే చూడదు. ఇది మానవుడిని మనస్ ఇంద్రియ మనస్సు బుద్ధి తెలివి మరియు వివేచన అహంకార అహం సూత్రం చిత్త ముద్రల నిధి ల ఏకీకరణగా అర్థం చేసుకుంటుంది. డిజిటల్ మీడియా ఈ పొరలన్నింటినీ ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. నిరంతర డిజిటల్ ప్రేరణ మనస్‌ను ఓవర్‌లోడ్ చేస్తుంది, నిరంతర శ్రద్ధ కోసం మన సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. అల్గోరిథమిక్ సూచనలు, విమర్శనాత్మకంగా అంగీకరించబడనప్పుడు, బుద్ధి యొక్క క్రియాశీల పాత్రను తగ్గిస్తాయి, వివేచనను సౌలభ్యంతో భర్తీ చేస్తాయి. సోషల్ మీడియా ధ్రువీకరణ అహంకారాన్ని పెంచుతుంది, పోలిక బాహ్య ఆమోదం ఆధారంగా గుర్తింపును బలోపేతం చేస్తుంది. డిజిటల్ కంటెంట్‌కు నిరంతరం గురికావడం చిత్తాలో లోతైన ముద్రలను వేస్తుంది, వైఖరులు, భావోద్వేగాలు మరియు ప్రవర్తనా ధోరణులను రూపొందిస్తుంది, తరచుగా స్పృహ లేకుండా. భారతీయ మనస్తత్వశాస్త్రం జ్ఞానాన్ని అవగాహన చైతన్య ఉద్దేశ్యత సంకల్పం ద్వారా నడిపించాలని మనకు గుర్తు చేస్తుంది. సాంకేతికత అవగాహనను పెంపొందించకుండా జీవితాన్ని వేగవంతం చేసినప్పుడు, అది రజస్-అశాంతి ఆందోళన తమస్. నిష్క్రియాత్మకత ఆధారపడటాన్ని బలపరుస్తుంది, అదే సమయంలో స్పష్టత, సమతుల్యత జ్ఞానం యొక్క గుణమైన సత్వాన్ని తగ్గిస్తుంది.మానవ పరస్పర చర్యలు కూడా లోతైన పరివర్తనకు గురవుతున్నాయి. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కనెక్టివిటీని విస్తరించాయి కానీ ఉనికిని తగ్గించాయి. తెరలు, చిహ్నాలు క్యూరేటెడ్ గుర్తింపుల ద్వారా సంబంధాలు ఎక్కువగా మధ్యవర్తిత్వం చెందుతాయి. దీనికి విరుద్ధంగా, భారతీయ ఆలోచన ప్రామాణికత, సానుభూతి మరియు భాగస్వామ్య స్పృహపై ఆధారపడిన సంబంధ-సంబంధాలను నొక్కి చెబుతుంది. ఉపనిషత్తు అంతర్దృష్టి తత్ త్వం అసి నిజమైన కనెక్షన్ ప్రదర్శనాత్మక పరస్పర చర్య నుండి కాకుండా మరొకరిలో స్వీయతను గుర్తించడం నుండి పుడుతుందని మనకు గుర్తు చేస్తుంది. అయినప్పటికీ, భారతీయ మనస్తత్వశాస్త్రం సాంకేతికతను తిరస్కరించడాన్ని సమర్థించదు. ఇది చేతన ఏకీకరణను కోరుతుంది. అల్ ధర్మ-నైతిక బాధ్యత మరియు మానవ సంక్షేమం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన సాధనంగా ఉండాలి. డిజిటల్ మీడియా మానసిక శ్రేయస్సును అణగదొక్కకుండా సేవ చేయాలి. విద్య డిజిటల్ సామర్థ్యంతో పాటు వివేచన, స్వీయ-నియంత్రణ మరియు అంతర్గత స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలి. పురాతన జ్ఞానం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిసే చోట మనం నిలబడి ఉండగా, అంతర్గత వృద్ధి లేకుండా పురోగతి అసమతుల్యతకు దారితీస్తుందని మనకు గుర్తు చేయబడింది. కృత్రిమ మేధస్సు మానవ మేధస్సును పెంచుతుందని, డిజిటల్ మీడియా మానవ సంబంధాన్ని మరింతగా పెంచుతుందని మరియు సాంకేతిక పురోగతి మానసిక ఆరోగ్యం, నైతిక విలువలు చేతన జీవనంతో అనుసంధానించబడి ఉందని నిర్ధారించుకుందాంని సూచించారు.